తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

మెదక్ - మహబూబ్‌నగర్

సంగారెడ్డి | సిద్దిపేట

జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్

శనివారం
07 మార్చి 2026

పేజీలు : 12

Follow :





# విచ్చల విడిగా... మద్యం

## ఇది మద్యం దుకాణామా ... మద్యం స్టాక్ గోదామా ?

రాజాపూర్, మార్చి 6(జనంసాక్షి) : మండల పరిధిలోని ప్రతి గ్రామంలో మద్యం ఏరులైపారుతుంది. ఒక్కొక్క గ్రామంలో ఒక వైన్స్‌లో ఉండేంతా మద్యం స్టాక్ దొరుకుతుందంటే ఆబ్కారీ అధికారుల పనితీరుపై మహిళలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

గ్రామాల్లో కిరాణం దుకాణాల్లో నిత్యవసర సరుకులైనా దొరకపోవచ్చు. కాని మద్యం మాత్రం దొరకని రోజే లేదంటే మద్యం వల్ల గ్రామాల్లో ఎన్నో కుటుంబాలు నష్టపోతున్నాయని గ్రామాల్లో ని ప్రజలు అంటున్నారు.

ఆబ్కారీ అధికారులు బెల్ట్ దుకాణాలను మండల పరిధిలోని గ్రామాల్లో తగ్గించే ప్రయత్నం చేయకపోవడంతో బెల్ట్ దుకాణాలు రోజురోజుకి



పెరిగిపోతున్నాయి. మండల కేంద్రంలోని మద్యం దుకాణం నుండి గ్రామాల్లోని బెల్ట్ దుకాణాలకు సరఫరా జరగకుండా ఆబ్కారీ అధికారులు చర్యలు తీసుకోవాలని పలు గ్రామాల మహిళలు డిమాండ్ చేస్తున్నారు. రాజాపూర్ మండల కేంద్రంలో వైన్స్ ఉన్నా కూడా బెల్ట్ దుకాణాలు ఉన్నాయంటే ఎక్సైజ్ అధికారులు మండలానికి ఒక వైన్స్ అనుమతి ఇచ్చారా లేక. బెల్ట్ దుకాణాల సరఫరా కోసం స్టాక్ పాయింట్‌లకు అనుమతి ఇచ్చారా అని ప్రజలు ఎక్సైజ్ అధికారులను ప్రశ్నిస్తున్నారు.

# ప్రజా పాలనలో ప్రతిఒక్కరూ పాల్గొనాలి

**జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



వనపర్తి బ్యూరో మార్చి 6 జనంసాక్షి

"99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక"లో భాగంగా నేటి నుంచి మార్చి 15వ తేదీ వరకు కొనసాగనున్న పరిశుభ్రత కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి పిలుపునిచ్చారు. 99 రోజుల ప్రజా పాలన ప్రగతి కార్యాచరణ ప్రణాళికలో భాగంగా మొదటి థీమ్ అయిన "పరిశుభ్రత" కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ శుక్రవారం ప్రారంభించారు. అంతకుముందు అంబేద్కర్ చౌరస్తా నుంచి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మైదానం వరకు అధికారులు, ప్రజా ప్రతినిధులు విద్యార్థులతో కలిసి పరిశుభ్రత అవగాహన ర్యాలీ నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ మాధవి ర్యాలీకి జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ర్యాలీ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మైదానానికి చేరుకుని అక్కడ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ "99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక"లో భాగంగా నేటి నుంచి మార్చి 15వ తేదీ వరకు కొనసాగనున్న పరిశుభ్రత కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. మార్చి నెల ఆర్థిక సంవత్సరానికి చివరి నెల కావడంతో మున్సిపాలిటీల ఆదాయం పెంచేందుకు పన్నుల వసూళ్లను వేగవంతం చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పరిశుభ్రతపై అందరితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) ఖీమ్యా నాయక్, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, డీపీఆర్ఓ సీతారాం, డీవైఎస్ఓ సుధీర్ రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# సులభంగా డబ్బు సంపాదించాలనేది వారి లక్ష్యం

**- వరుసదొంగతనాలకు పాల్పడిన ఆరుగురు వ్యక్తులు అరెస్ట్**

**- కల్వకుర్తి డీఎస్పీ సాయి రెడ్డి వెంకట్ రెడ్డి**



కల్వకుర్తిరూరల్,మార్చి06,(జనంసాక్షి):- నాగర్ కర్నూలు జిల్లాలోని పలు పోలీసు స్టేషన్ల పరిధిలో వరుస దొంగతనాలకు పాల్పడిన ఆరుగురు నిందితులను పట్టుకుని రిమాండ్ కు తరలించినట్లు కల్వకుర్తి డివిజన్ డీఎస్పీ సాయిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. గురువారం సాయంత్రం కల్వకుర్తి పట్టణంలోని డీఎస్పీ కార్యాలయ ఆవరణలో పాత్రికేయుల సమావేశంలో డీఎస్పీ సాయిరెడ్డి వెంకట్ రెడ్డి వివరాలను వెల్లడించారు. వంగూరు మండలానికి చెందిన 3 గురు, మిగతా2లో

# పదిలో సత్తా చాటాలి

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

వనపర్తి బ్యూరో మార్చి 6 జనంసాక్షి

తెలంగాణ గురుకులాల్లో సీటు కొరకు పోటీ అధికంగా ఉందని, అటువంటి అవకాశం సాధించిన విద్యార్థులు బాగా చదువుకొని పదో తరగతి బోర్డు పరీక్షల్లో మంచి మార్కులు సాధించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కొత్తకోట పట్టణ కేంద్రంలో ప్రభుత్వ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని వంటగదిని పరిశీలించిన కలెక్టర్, విద్యార్థులకు వండే ఆహారాన్ని తప్పనిసరిగా గ్యాస్ స్టౌవ్‌పై మాత్రమే వండాలని సిబ్బందికి ఆదేశించారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలని సూచించారు. ఆహారం విద్యార్థులకు వడ్డించే ముందు సూపర్వైజర్ తప్పనిసరిగా రుచి చూసి తర్వాతనే అందించాలని ఆదేశించారు. అనంతరం ఆహార పదార్థాల మిగతా2లో

# పారిశుద్ధ్య కార్మికులతో కలిసి చీపిరి పట్టి

**జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**



నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, మార్చి 6 (జనంసాక్షి): 99 రోజుల ప్రజా పాలన ప్రగతి కార్యాచరణ ప్రణాళికలో భాగంగా చేపట్టిన మొదటి థీమ్ "పరిశుభ్రత" కార్యక్రమాన్ని కలెక్టరేట్ లో కలెక్టర్ చీపిరి పట్టి ప్రారంభించారు. శుక్రవారం ఐడీఓసి కార్యాలయ ఆవరణలో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ స్వయంగా చీపిరి పట్టి అధికారులతో కలిసి పరిశుభ్రత కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ "99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక"లో భాగంగా నేటి నుండి మార్చి 15వ తేదీ వరకు ప్రత్యేక పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో ప్రభుత్వ అధికారులు, సిబ్బంది, ప్రజలు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. కార్యాలయ పరిసరాలు, గదులు, రికార్డు గదులు పరిశుభ్రంగా ఉంచాలని, అలాగే కార్యాలయాల్లో ఉన్న పెండింగ్ ఫైల్స్‌ను త్వరితగతిన క్లియర్ చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, వివిధ శాఖల జిల్లా అధికారులు రమేష్ కుమార్, శ్రీరాములు, అధికారులు, పారిశుద్ధ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



## నాగర్ కర్నూల్ గవర్నమెంట్ హాస్పిటల్ నేషనల్ డెంటిస్ట్ డే

**ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుల్ల రాజేష్ రెడ్డి**

నాగర్ కర్నూల్, మార్చి 6 (జనంసాక్షి): నాగర్ కర్నూల్ పట్టణ కేంద్రంలోని గవర్నమెంట్ హాస్పిటల్‌లో నిర్వహించిన నేషనల్ డెంటిస్ట్ డే కార్యక్రమానికి నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన దంత వైద్యుల సేవలను కొనియాడుతూ, ప్రజల ఆరోగ్య పరిరక్షణలో దంత వైద్యుల పాత్ర ఎంతో ముఖ్యమని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో కూడా ప్రజలకు మెరుగైన దంత వైద్య సేవలు అందేలా ప్రభుత్వం కృషి చేస్తున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తీగల సునేంద్ర, వైస్ చైర్మన్ బాదం రమేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ రమణ రావు, కౌన్సిలర్లు, పార్టీ నాయకులు, వైద్య సిబ్బంది మరియు పలువురు స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం అనంతరం దంత వైద్యులను ఎమ్మెల్యే అభినందించి, వారి సేవలను ప్రశంసించారు.

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన



కోహెడ మార్చి 06:(జనంసాక్షి): మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో శుక్రవారం ఆర్ వి ఎం ఆసుపత్రి వారి సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని వైద్యులు,ఉపసర్పంచ్, వార్డు సభ్యులతో పాటు కలిసి శిభిరాన్ని స్థానిక సర్పంచ్ బందెల సుజాత - బాలకిషన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఆర్ వి ఎం ఆసుపత్రి వారు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం చాలా శుభ పరిణామం అన్నారు. పేదల ఆరోగ్యం కోసం ఆర్ వి ఎం ఆసుపత్రి వారు ఉచిత వైద్య శిభిరం ఏర్పాటు చేయడం పేదల పాలిట ఒక వరం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కందాల వెంకటేష్, వార్డు సభ్యులు గుగ్గిళ్ల శ్రీనివాస్, నంగునూరి కిరణ్, జాలిగం స్వప్న -బాలరాజు,పోతిరెడ్డి కల్పన,-సదానందం పంచాయతీ కార్యదర్శి ఆస్క మాధురి, కారోబార్ అనిల్ ,గ్రామస్తులు ఖమ్మం వేంకటేశం, బందెల బాలకిషన్, చిరంజీవి, ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని నిమ్రా, వెంకటేశ్వర్లు,సమ్మయ్య,సుభద్ర,ఆర్ వి ఎం హాస్పిటల్ వైద్యులు ప్రవళిక, బనాథ్ రెడ్డి, సృజన్, చంద్రమౌళి, ఆశ కార్యకర్తలు వెల్దండి కవిత, కొంకటి అశ్విని, మొగురం పద్మ, పొన్నాల పుష్పలత,వేల్పుల పుష్పలత, రేవోజు లావణ్య తదితరులు ఉన్నారు.

## పదిలో సత్తా చాటాలి

నిల్వ గదిని పరిశీలించి, మెస్ కమిటీ పనిచేస్తుందా అని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. స్టాక్ రిజిస్టర్లను పరిశీలించిన కలెక్టర్, పాఠశాలకు సరఫరా అయ్యే ఆహార పదార్థాలను దిగుమతి చేసినప్పుడు మెస్ కమిటీ విద్యార్థులు తప్పనిసరిగా సంతకం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో పాఠశాలలో నిర్వహిస్తున్న వైద్య శిబిరాన్ని కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థుల ఆరోగ్య నివేదికలను పరిశీలించి, ఆరోగ్యం పై సూచనలు చేశారు. తర్వాత పదో తరగతి విద్యార్థుల గదిని సందర్శించి విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడారు.రాబోయే బోర్డు పరీక్షల నేపథ్యంలో అందరూ కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలల్లో సీట్ల కోసం చాలా పోటీ మరియు డిమాండ్ ఉంటుందని, మీకు లభించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు తెలిపారు. ఈ సందర్భంగా పైథాగరస్ సిద్ధాంతాన్ని సులభమైన పద్ధతుల్లో ఎలా అర్థం చేసుకోవాలో విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థులను ప్రశ్నలు అడిగి, సరైన సమాధానాలు చెప్పిన వారికి నోట్‌బుక్స్‌ను అందజేసి ప్రోత్సహించారు.డి ఎం హెచ్ ఓ డాక్టర్ సాయినాథ్ రెడ్డి, ప్రోగ్రాం అధికారి డాక్టర్ పరిమళ, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్, ఎంఈఓ, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సులభంగా డబ్బు సంపాదించాలనేది వారి లక్ష్యం

వెల్దండ మండలానికి చెందిన 3 గురు సులభంగా డబ్బు సంపాదించాలనే అత్యాశతో తాళం వేసిన ఇళ్ళల్లో, ఒంటరి మహిళల పై బంగారు ఆభరణాలు, నగదు దోచుకోవడమే నేరవృత్తిగా ఎంచుకొని పలు దొంగతనాలు, దోపిడీలకు పాల్పడ్డారు. ఈ 6 గురిలో ఒకరికి గత నేర చరిత్ర, పలు కేసుల్లో నిందితుడు. ఈ నిందితునితో వీరికి సన్నిహిత్యం పెరిగి నేర ప్రపంచంలో దిగి పలు రకాల నేరాలు చేసి పోలీసులకు సవాళ్ళు వదిలారు. ఈ 6 గురి నిందితులపై పలు పోలీస్ స్టేషన్లు నిఘా ఏర్పాటు చేయగా.. రెండు రోజుల క్రితం పోలీసులకు చిక్కారు. వీరి నుంచి 6లక్షల నగదు, కారు, 6 మొబైల్ ఫోన్లు, పలు ఆయుధాలను స్వాధీనం చేసుకున్నామని డిఎస్పి వెంకట్ రెడ్డి తెలిపారు. నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించామని ఆయన అన్నారు. నిందితులను



చాక చక్యంగా పట్టుకున్న వంగూర్, వెల్దండ మండల సీఐ, ఎస్ఐ లను, సిబ్బందిని డీఎస్పీ అభినందించారు.

## నేతాజీ సుభాస్ చంద్రబోస్ ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకోవాలి

– టాస్క్-సి ఓ సుంకిరెడ్డి రాఘువేందర్ రెడ్డి




కల్వకుర్తిరూరల్,మార్చ్06,(జనంసాక్షి): కల్వకుర్తి పట్టణ కేంద్రంలో మిత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వాతంత్ర్య సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహావిష్కరణకార్యక్రమంలో పాల్గొన్నఐక్యత ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు,టాస్క్-సిఓ ఓ సుంకిరెడ్డి రాఘువేందర్ రెడ్డి.నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగాసుంకిరెడ్డి రాఘువేందర్రె డ్డి మాట్లాడారు. 'నేతాజీ స్థాపించిన ఆజాద్ హింద్ ఫౌజ్" ద్వారా దేశ స్వాతంత్ర్య పోరాటానికి కొత్త ఊపునిచ్చారని, ఆయన ఆశయాలు దేశ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచాయని,దేశ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ నేతాజీ చూపిన మార్గంలో నడవాలని ఈ సందర్భంగా యువతకు పిలుపునిచ్చారు.అలాగే మిత్ర ఫౌండేషన్ వారు తమ ఫౌండేషన్ ద్వారా కల్వకుర్తి పట్టణ కేంద్రంలో తమ సేవా కార్యక్రమాల ద్వారా పేద మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో ఉంటూ విజయవంతంగా తమ 100 కార్యక్రమాలు పూర్తి చేసుకొని యువతకు స్ఫూర్తిగా నిలిచిన నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహం కల్వకుర్తి పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేయడం అభినందనీయం అని మిత్ర ఫౌండేషన్ కార్యక్రమాలు ఇంకా పెద్ద ఎత్తున ఇలాగే కొనసాగాలని కోరుకుంటూ ఫౌండేషన్ సభ్యులకు తన అభినందలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలోమిత్ర ఫౌండేషన్ ఫౌండర్ కుడుముల చంద్రకాంత్ రెడ్డి,అధ్యక్షులు కుకుడాల శ్రీకాంత్ నేత మరియు మిత్ర ఫౌండేషన్ సబ్యులు,స్థానిక ప్రజాప్రతినిధులు,నాయకులు ఐక్యత ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రాథమిక విద్య బోధనపై దృష్టి పెట్టండి



**మునిపల్లి ప్రాథమిక పాఠశాలను సందర్శించిన జిల్లా తనిఖీ బృందం**

**విద్యార్థుల అభ్యసన సామర్థ్యాల పట్ల సంతృప్తి**

**నోడల్ అధికారి సురేష్, జిల్లా రిసోర్స్ పర్సన్ వల్లభ్**

మునిపల్లి, మార్చు 06 (జనం సాక్షి) ప్రాథమిక విద్య బోధనపై ఉపాధ్యాయులు దృష్టి పెట్టలని నోడల్ అధికారి సురేష్, జిల్లా రిసోర్స్ పర్సన్ వల్లభ్ లు ఉపాధ్యాయులకు సూచించారు. శుక్రవారం సంగారెడ్డి జిల్లా మండల కేంద్రమైన రేపల్లి ప్రాథమిక పాఠశాలను పరిశీలించారు. అనంతరం ఉపాధ్యాయుల తరగతి బోధనను పరిశీలించడం తో పాటు విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను వ్యక్తిగతంగా పరీక్షించారు.
ఉపాధ్యాయుల బోధన పట్ల, విద్యార్థుల అభ్యసన సామర్థ్యాల పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ, ఇంకా మెరుగైన బోధన కోసం పాఠశాల ఉపాధ్యాయులకి తగు సలహాలు, సూచనలు అందించారు. అలాగే ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు తనిఖీ బృంద సభ్యులు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రాథమిక స్థాయి నుండే విద్యార్థులకు నాణ్యమైన బోధన చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యాశాఖ ప్రవేశపెట్టిన అన్ని కార్యక్రమాలను పాఠశాలల్లో సక్రమంగా నిర్వహించాలని సూచించారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తనిఖీ బృంద సభ్యులను సన్మానించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు అశోక్ కుమార్, ఉపాధ్యాయులు మధురిమ, కవిత, అరుణకుమారి, చంద్రమౌళి, బుష్రా, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## అయిజ పట్టణాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు శ్రీకారం



అయిజ జనం సాక్షి : ప్రజా పాలన పట్టణ ప్రణాళిక లో భాగంగా చేపట్టిన 99 రోజుల పారిశుద్ధ కార్యక్రమం శుక్రవారం రోజు అయిజ పట్టణంలో ఘనంగా ప్రారంభించా రు .
మున్సిపల్ కమిషనర్ సైదులు ఆధ్వర్యంలో అయిజ పట్టణంలోని కొత్త బస్టాండ్ దగ్గర ప్రారంభించారు. కార్యక్రమంలోమున్సిపల్ చైర్మన్ సీఎం సురేష్ , వైస్ చైర్మన్ మాల నరసింహులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ , మున్సిపల్ కమిషనర్ , వైస్ చైర్మన్ కౌన్సిలర్లు మరియు మున్సిపాలిటీ సిబ్బంది చీపుర్లు పట్టుకొని స్వయంగా పరిసర ప్రాంతాలను శుభ్రపరిచి పారిశుద్ధతపై అవగాహన కల్పించారు.
ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ శ్రీ సీఎం సురేష్ మాట్లాడుతూ ప్రజా పాలనలో భాగంగా చేపట్టిన 99 రోజుల పారిశుద్ధ ప్రణాళికను సమర్థవంతంగా అమలు చేసి పట్టణంలోని అన్ని వార్డుల్లో శుభ్రత కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తూ అయిజ పట్టణాన్ని పరిశుభ్రమైన మరియు ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని తెలిపారు.
కార్యక్రమంలో అయిజ మున్సిపాలిటీకి చెందిన 20 వార్డుల కౌన్సిలర్లు, మున్సిపాలిటీ మేనేజర్ , ఏఈ , టౌన్ ప్లానర్లు, మున్సిపాలిటీ సిబ్బంది మరియు వివిధ స్థాయిల అధికారులు పాల్గొన్నారు.

# ప్రాథమిక విద్యార్థుల్లో కనీస సామర్థ్యాల సాధనపై దృష్టి పెట్టాలి

## డీఈఓ రమేష్ కుమార్

నాగర్ కర్నూల్, మార్చి 6 (జనంసాక్షి): నాగర్ కర్నూల్ జిల్లా ప్రాథమిక స్థాయిలో విద్యార్థులు తరగతి, సబ్జెక్టు వారీగా కనీస సామర్థ్యాల సాధన నుంచి తరగతి స్థాయి సామర్థ్యాలను సాధించడానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ అన్నారు. ప్రాథమిక స్థాయి విద్యార్థులు తరగతి, సబ్జెక్టు వారీగా కనీస సామర్థ్యాలను సాధించి, తరగతి స్థాయి సామర్థ్యాలను అందుకునేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. ప్రాథమిక స్థాయి విద్యార్థుల విద్యా సామర్థ్యాలను అంచనా వేసేందుకు జాతీయ స్థాయిలో ఈ నెలలో నిర్వహించే ఎఫ్ఎల్ఎస్ (ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ స్టడీ) పరీక్షలకు విద్యార్థులను సమర్థంగా సిద్ధం చేయాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. శుక్రవారం తిమ్మాజీపేట, బిజినపల్లి మండలాల పరిధిలోని చేగుంట, ఎంఆర్సీ ప్రాథమిక, ఉన్నత పాఠశాలలను అకాడమిక్ మానిటరింగ్ అధికారి కిరణ్ కుమార్‌తో కలిసి డీఈఓ రమేష్ కుమార్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలలో బోధన విధానం, విద్యార్థుల హాజరు, బోధనా సామగ్రి వినియోగం తదితర అంశాలను పరిశీలించారు. అలాగే ప్రాథమిక స్థాయి విద్యార్థుల చదవడం, రాయడం, గణిత నైపుణ్యాలను పరిశీలించి ఉపాధ్యాయులకు అవసరమైన సూచనలు చేశారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులకు నిర్వహించిన ప్రీ ఫైనల్ పరీక్షల జవాబు పత్రాలను కూడా పరిశీలించారు. విద్యార్థుల విద్యా ప్రమాణాలను విశ్లేషించి, పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించేందుకు అనుసరించాల్సిన పద్ధతులపై విద్యార్థులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. మార్చి 14వ తేదీ నుంచి ప్రారంభం కానున్న పదో తరగతి వార్షిక పరీక్షలను దృష్టిలో ఉంచుకుని ప్రతి విద్యార్థిని పూర్తి స్థాయిలో సన్నద్ధం చేయాలని సబ్జెక్టు ఉపాధ్యాయులకు డీఈఓ సూచించారు. పరీక్షల్లో జిల్లా స్థాయిలో 100 శాతం ఉత్తీర్ణత సాధించేలా ప్రత్యేక దృష్టి సారించాలని, సబ్జెక్టుల్లో వెనుకబడిన విద్యార్థులకు అదనపు శిక్షణ ఇవ్వాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. పాఠశాలల్లో విద్యార్థుల విద్యా ప్రమాణాలను మెరుగుపర్చేందుకు ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేయాలని ఆయన సూచించారు.





# యువకులు స్వయం ఉపాధిలో రాణించాలి: టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి

కల్వకుర్తిరూరల్,మార్చ్06,(జనంసాక్షి):-నాగర్ కర్నూలు జిల్లా కల్వకుర్తి పట్టణ కేంద్రంలోని కళ్యాణ్ నగర్ కాలనీలో నూతన కార్ డెకార్స్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు,టాస్క్- సిఓఓ రాఘవేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యువకులు ఉద్యోగాల కోసం మాత్రమే ఎదురుచూడకుండా స్వయం ఉపాధి అవకాశాలను సృష్టించుకుని వ్యాపార రంగంలో రాణించాలని సూచించారు. చిన్న స్థాయిలో ప్రారంభించిన వ్యాపా రాలు కూడా క్రమంగా పెద్ద స్థాయికి చేరుకుని అనేక మందికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదుగుతాయని తెలుపుతూ,నూతనంగా ప్రారంభించిన కార్ డెకార్స్ వ్యాపారం విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ నూతన కార్ డెకార్స్ యజమాని వెంకటేష్ యాదవ్,వారి కుటుంబ సభ్యులకు హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో స్థానిక నాయకులతోపాటు, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక

## మున్సిపల్ చైర్ పర్సన్ మానస హన్మంతు

మక్తల్, మార్చి 06 (జనంసాక్షి): తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రణాళిక ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని మక్తల్ పట్టణంలో మున్సిపల్ చైర్పర్సన్ వాకిటి మానస హన్మంతు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మున్సిపాలిటీ అభివృద్ధి కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రణాళిక కార్యక్రమాల ద్వారా చేపట్టాల్సిన పనులను రూపొందించాల్సిన అవసరం ఉందన్నారు. 99 రోజుల ప్రణాళిక ద్వారా పట్టణ అభివృద్ధికి అవసరమైన నిధులను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు ప్రజలు పాల్గొని ఆయా వార్డుల్లో అవసరమైన పనులను ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. పట్టణ ప్రణాళికలో రూపొందించిన పనులకు ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుందన్నారు. ప్రతి ప్రాంతంలోనూ అవసరమైన పనులను ప్రాధాన్య క్రమంలో ప్రణాళికలు రూపొందించేందుకు మున్సిపల్ కౌన్సిలర్లు సహకరించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. అందరం కలిసి పట్టణ అభివృద్ధి కోసం పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. స్థానిక ఎమ్మెల్యే మంత్రి వాకిటి శ్రీహరి సహకారంతో పట్టణాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసుకునే అవకాశం ఉన్నందున అందరూ కలిసి ఎలాంటి సమస్యలు లేకుండా ఒకే మాటతో అవసరమైన పనులకు సిద్ధం చేస్తే నిధులు త్వరగా వచ్చే అవకాశం ఉందన్నారు. ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములై అభివృద్ధికి సహకరించవలసిందిగా మున్సిపల్ చైర్పర్సన్ వాకిటి మానస హన్మంతు విజ్ఞప్తి చేశారు. పట్టణ పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. అంతకుముందు మున్సిపల్ చైర్మన్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ శ్రీరాములు, మున్సిపల్ మేనేజర్ ఖాదర్, మున్సిపల్ నాగశివ, మున్సిపల్ కౌన్సిలర్లు సరిత గోవింద్ రావు, శ్రీవిద్య నీలా గౌడ్, కర్రెం చెన్నమ్మ నీలప్ప, వెంకటేశ్వర్లు, అనిత, కాంగ్రెస్ నాయకులు అమరేందర్ రెడ్డి, జి.నీలప్ప, నీలా గౌడ్, గోవర్ధన్, గోవింద్ రావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






# పాలెం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక"

నాగర్ కర్నూల్, మార్చి 6 (జనంసాక్షి): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక (99 రోజుల కార్యాచరణ ప్రణాళిక)లో భాగంగా 10 రోజుల ప్రత్యేక సంస్థాగత బలోపేత కార్యక్రమాన్ని పాలెం లోని శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ ఓ సైన్స్ కళాశాల (స్వయం ప్రతిపత్తి) లో ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమం మార్చి 6 నుండి మార్చి 15 వరకు కొనసాగుతుంది. ఈ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డా. పి. రాములు ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో విద్యాసంస్థల నిర్వహణ, మౌలిక సదుపాయాల మెరుగుదల, పరిశుభ్రత, డిజిటల్ పాలన, రికార్డు నిర్వహణను బలోపేతం చేయడానికి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కళాశాలలో అధ్యాపకులు, సిబ్బంది, ఎన్ఎస్ఎస్ మరియు ఎన్‌సీసీ యూనిట్ల విద్యార్థులు సమిష్టిగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన సూచించారు. మొదటి రోజు కళాశాలలో ప్రత్యేక డ్రైవ్‌ను ప్రారంభించి, అమలు కమిటీని ఏర్పాటు చేశారు. అలాగే కళాశాల ప్రాంగణాన్ని పరిశీలించి శుభ్రపరిచే ప్రాంతాలు, మరమ్మత్తులు అవసరమైన భాగాలు, రికార్డు నిర్వహణకు సంబంధించిన అంశాలను గుర్తించారు. రెండవ రోజు కళాశాలలోని తరగతి గదులు, ప్రయోగశాలలు, సిబ్బంది గదులు, గ్రంథాలయం మరియు కార్యాలయ గదులను సమగ్రంగా శుభ్రపరిచారు. విభాగాలలో ఉన్న వ్యర్థ పదార్థాలను తొలగించి, ఈ-వేస్ట్‌ను గుర్తించారు. మూడవ మరియు నాల్గవ రోజుల్లో కళాశాల ప్రాంగణంలోని మరుగుదొడ్లు, తాగునీటి సదుపాయాలు మరియు పరిసర ప్రాంతాలను శుభ్రపరిచారు. కళాశాల ప్రాంగణంలో పెరిగిన ముళ్లు, చెట్ల కొమ్మలు, చెత్తను తొలగించి పరిసరాలను శుభ్రంగా ఉంచారు. తరగతి గదులు మరియు ప్రయోగశాలల్లో ఫర్నిచర్‌ను సక్రమంగా అమర్చారు. ఐదవ రోజు కళాశాలలోని బెంచీలు, డెస్కులు, తలుపులు, కిటికీలు, ఫ్యాన్లు, విద్యుత్ పరికరాలు వంటి చిన్నపాటి మౌలిక వసతుల సమస్యలను గుర్తించి మరమ్మతులు చేపట్టారు. తొమ్మిదవ రోజు కళాశాలలోని పరికరాలు, ఫర్నిచర్ మరియు ఇతర ఆస్తులను భౌతికంగా ధృవీకరించారు. కళాశాల ప్రాంగణాన్ని అందంగా మార్చేందుకు మొక్కలు నాటే కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. చివరి రోజు అన్ని కార్యక్రమాలను సమీక్షించి కళాశాల ప్రాంగణం పూర్తిగా సిద్ధంగా ఉండేలా చర్యలు చేపట్టారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా కళాశాలలో పరిశుభ్రత, మౌలిక సదుపాయాల మెరుగుదల, పరిపాలనా వ్యవస్థ బలోపేతం, డిజిటల్ నిర్వహణ మరింత మెరుగుపడుతుందని కళాశాల యాజమాన్యం తెలిపింది.

# 11న నాగర్ కర్నూలులో ఉచిత కంటి చికిత్స శిబిరం

నాగర్ కర్నూల్, మార్చి 6 (జనంసాక్షి): జిల్లా అంధత్వ నియంత్రణ సంస్థ ఆధ్వర్యం లో నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలోని రాంనగర్ కాలనీ, రామకృష్ణ టాకీస్ రోడ్డు లో గల శోభ ఆప్టికల్ లో ఈనెల 11న బుధవారం నాడు ఉదయం 9గంటలకు ఉచిత కంటి



చికిత్స శిబిరం నిర్వహిస్తున్నట్లు రిటైర్డ్ ఆప్తాలమిక్ ఆఫీసర్ బి.శివారెడ్డి తెలిపారు. ఈ శిబిరంలో రోగులకు కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి, క్యాటరాక్ట్ పోరగల వారిని ప్రత్యేక అంబులెన్స్ ద్వారా లయన్ రాంరెడ్డి కంటిఆసుపత్రి, ఎనుగొండ, మహబూబ్ నగర్‌కి పంపించి ఉచితంగా ఆపరేషన్లు నిర్వహించనునట్లు తెలిపారు. రోగులకు ప్రభుత్వ ఆస్పత్రిలో ఉచితంగా రక్తపరీక్షలు, సాధారణ పరీక్షలు, ప్రతిరోజు నిర్వహిస్తారని తెలిపారు.శిబిరానికి వచ్చే ముందు ఆధార్ కార్డు, ఓటర్ కార్డ్, లేదా రేషన్ కార్డ్ జిరాక్స్ కాపీని వెంట తెచ్చుకోవాలని సూచించారు. మరిన్ని వివరాల కు 9440454284, 8106333324 నెంబర్ లలో సంప్రదించాలని కోరారు.

# మృతుని కుటుంబాన్ని అండగా నిరంజన్ గౌడ్

ఉర్కొండ మార్చి 06, (జనం సాక్షి) నాగర్ కర్నూల్ జిల్లా ఉర్కొండ మండలం బొమ్మరాజు పల్లి గ్రామానికి చెందిన భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు బక్క మన్యం తండ్రి అనారోగ్యంతో మరణించారు. బిజెపి కార్యకర్తల ద్వారా విషయం తెలుసు కున్న జిల్లా ఓబీసీ జిల్లా అధ్యక్షులు మాజీ సర్పంచ్ నిరంజన్ గౌడ్ వారి కుటుంబాన్ని పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ రాజశేఖర్, తాడెం చిన్న, తాడెం శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి : జిల్లా ఎస్పీ

నారాయణపేట జిల్లా బ్యూరో మార్చి 6(జనం సాక్షి): మహిళలు అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా రాణించాలని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించు కుని నారాయణపేట జిల్లా కేంద్రంలోని శిల గార్డెన్‌లో ఆపరేషన్ మెస్సి ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. సర్టిఫికెట్లు, నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జోగిని వ్యవస్థ నుండి బయటపడిన మహిళలు, వారి పిల్లలు, బీద మరియు మధ్యతరగతి మహిళలు, ఒంటరి మహిళలు, తల్లిదండ్రులు లేని విద్యార్థులు వారికి స్వయం ఉపాధి పొందడం కోసం సహాయంగా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 10 సెంటర్లలో కుట్టు మిషన్ మరియు బ్యూటీ పార్లర్ ట్రైనింగ్ పొందిన సుమారు 300 మంది మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేయగా,30 మంది ఒకేషనల్ కోర్స్ పూర్తి చేసిన వారికి సర్టిఫికెట్లు అందజేశారు. అదేవిధంగా సంస్థలో పనిచేస్తున్న మహిళల్లో కొందరు గతంలో జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సర్పంచులు,వార్డ్ మెంబర్లు గా ఎన్నికై విజయం సాధించి న వారికి ఎస్పీ ప్రత్యేకంగా శాలువాతో సన్మానించి అభినందించారు.ఈ సంద ర్భంగా జిల్లా ఎస్పీ



డాక్టర్ వినీత్ మాట్లాడుతూ మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో ముందుకు సాగాలని తెలిపారు.ప్రపంచంలో పురుషులు ఎంతమంది ఉన్నారో దాదాపు అంతే సంఖ్యలో మహిళలు ఉన్నారని, అందరికీ సమాన హక్కులు ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకుని జీవితంలో ఎదగాలని సూచించారు.మహిళలు ఉన్నతంగా ఎదగాలంటే చదువు అత్యంత ముఖ్యమని, ప్రతి మహిళ చదువుకుంటే వారి కుటుంబం మాత్రమే కాకుండా తరతరాల భవిష్యత్తు కూడా మెరుగుపడుతుందని తెలిపారు.డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చెప్పినట్లుగా ప్రతి ఇంట్లో ఒక మహిళ చదువుకుంటే ఆ కుటుంబం మొత్తం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు.దేశ అభివృద్ధి గ్రామాల అభివృద్ధితోనే సాధ్యమని, గ్రామాల్లోని కుటుంబాలు అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుందని ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ లక్ష్మి పతి గౌడ్, అడిషనల్ పిపి సురేష్,సంస్థ స్టేట్ డైరెక్టర్ డా.బెరిల్ డిసౌజా, ప్రాజెక్టు మేనేజర్ ఏంజెలా దేవిస్, జిల్లా కోఆర్డినేటర్ ఆజమ్మ, జోష్, సి డబ్ల్యు సి చైర్మన్ అశోక్ శ్యామల, యాదయ్య, కమల, సఖి సెంటర్ సభ్యులు క్రాంతి, కవిత, కౌన్సిలర్ మహేష్, మహిళలు పాల్గొన్నారు.



## విజయవంతమైన ఉచిత కంటి వైద్య శిబిరం

మక్తల్, మార్చి 06 (జనంసాక్షి) : లయన్స్ క్లబ్ మక్తల్ ఆధ్వర్యంలో అధ్యక్షుడు సత్యాంజనేయులు ఆధ్వర్యంలో ప్రోగ్రాం ఛైర్మన్ అనుగొండ శ్రీనివాసులు, పాలమూరు రాంరెడ్డి కంటి ఆసుపత్రి సహకారంతో శుక్రవారం లయన్స్ భవన ఆవరణలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతమైంది. ఈ సందర్భంగా సుమారు వంద మంది వరకు కంటి పరీక్షలు చేయించుకోగా దాదాపు 60 మంది వరకు కంటి శస్త్ర చికిత్సల కోసం పాలమూరు రాంరెడ్డి కంటి ఆసుపత్రి కి తరలించామని తెలిపారు. ఇప్పటి వరకు వేలాది మందికి ఉచితంగా కంటి శస్త్ర చికిత్సలు చేయించామని చెప్పారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సెక్రటరీ అంజన్ కుమార్, జాయింట్ సెక్రటరీ మామిళ్ల పృథ్వీరాజ్, అంబాదాస్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాలలో రాణించాలి

– మున్సిపల్ చైర్ పర్సన్ రత్నమాల



కల్వకుర్తిరూరల్,మార్చి06,(జనం సాక్షి): మహిళలు అన్ని రంగాలలో రాణించేందుకు కృషి చేయాలని కల్వకుర్తి మున్సిపల్ చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్ అన్నారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా అందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా చైర్ పర్సన్ రత్నమాల మాట్లాడుతూ,,బాల్యవివాహాలు చేయొద్దని కోరారు. కల్వకుర్తిలో కల్వకుర్తి మున్సిపల్ చైర్పర్సన్ రిజర్వేషన్లు భాగంగా జనరల్ వచ్చినప్పటికీ,ఒక బీసీ మహిళనైన నాకు కల్వకుర్తి మున్సిపాలిటీకి తొలి మహిళా చైర్ పర్సన్ గా ఎన్నిక చేయడానికి సహకరించిన కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి తోపాటు ప్రజాప్రతినిధులకు,నాయకులకు, కల్వకుర్తి మున్సిపల్ చైర్ పర్సన్ బృంగి రత్నమాల కృతజ్ఞతలు తెలియజేశారు.మహిళలు విద్యారంగాలలో ఉద్యోగ రంగాలలో వారు నైపుణ్యం కనబరిచి వ్యక్తులుగా కాకుండా మహిళ శక్తులుగా ఎదగాలని ఈ సందర్భంగా చైర్పర్సన్ కోరారు.ఈ కార్యక్రమంలో కల్వకుర్తి మున్సిపల్ మహిళా కౌన్సిలర్లు, మహిళా నాయకురాలు,మహిళలు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు వంగ రాజేశ్వర్ రెడ్డి ఆర్థిక సహాయం

నంగునూర్, మార్చి 6 (జనం సాక్షి)

చిన్నకోడూరు మండలం అల్లీపూర్ గ్రామానికి చెందిన కమ్మరి నర్సయ్య వయస్సు 72 సంవత్స రాలు, వైనాల భూమవ్వ వయస్సు వయస్సు 82 సంవత్సరాలు మృతి చెందడం జరిగింది. ఈ మరణించిన సమాచారాన్ని గ్రామ సర్పంచ్ కుం బాల మణెమ్మ వంగ రాజేశ్వర్ రెడ్డికి తెలియజేయగా వెంటనే స్పందించిన రాజేశ్వర్ రెడ్డి వారి మృతి పట్ల సంతాపం తెలుపుతూ వెంటనే ఇరువురి కుటుంబాలకు రూపాయలు 5000 చొప్పున ఇద్దరి కుటుంబాలకు గ్రామ సర్పంచ్, వార్డ్ మెంబర్లు, వి ఆర్ ఆర్ టీం ద్వారా ఈ యొక్క ఆర్థిక సహాయం అందించడం అందించారు . ఇట్టి కార్యక్రమంలో భాగంగా గ్రామ సర్పంచ్, కుంబాల



మణెమ్మ లాలయ్య, వార్డు సభ్యులు శానగొండ రాజు, దార శోభ, బోయిని శిల్పా సునీల్, కప్పెర రోజా, కొత్తకొండ మూర్తి, అక్కి తిరుపతి, వి ఆర్ ఆర్ సైన్యం అధ్యక్షులు కుంబాల చంద్రశేఖర్, కవ్వం విజేందర్ రెడ్డి, నిమ్మకాయల రాజు, ధార రాజు, ఎగుర్ల అజయ్, చెలిమేల రుచిత్ రెడ్డి, సంగెం శివశంకర్ పాల్గొన్నారు.

## తార కళాశాలలో ముగిసిన రెండు రోజుల జాతీయ సదస్సు

సంగారెడ్డి టౌన్ మార్చి 06 (జనం సాక్షి) తారా ప్రభుత్వ కళాశాల సంగారెడ్డిలో కంప్యూటర్ సైన్స్ విభాగము జీవశాస్త్ర విభాగం సంయుక్త ఆధ్వర్యంలో ద ఫ్యూచర్ ఆఫ్ లైఫ్ సైన్స్ ఇంటెగ్రేటింగ్ కాంపిటేషనల్ ఇంటెలిజెన్స్ అండ్ బయోలాజికల్ రీసెర్చ్ అనే అంశముపై నిర్వహించిన రెండు రోజుల జాతీయ సదస్సు విజయవంతంగా శనివారం ముగిసిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ప్రవీణ తెలిపినారు.

తారా కళాశాల లో రెండు రోజులపాటు జరిగిన జాతీయ సదస్సులో దేశములోని వివిధ విశ్వవిద్యాలయాలు మరియు రాష్ట్రములోని వివిధ విశ్వవిద్యాలయాలు నుండి వచ్చిన అధ్యాపకులు మరియు పరిశోధకులు పై అంశముపై తమ పరిశోధనా పత్రాలను జాతీయ సదస్సులో సమర్పించడం జరిగిందని త్వరలో ఈ పరిశోధనా పత్రాలకు సంబంధించి ఐఎస్బిఎన్ నంబర్తో ప్రత్యేక మ్యాగజిన్ ను విడుదల చేస్తామని తెలిపినారు. ఈ సదస్సులో ప్రొఫెసర్ బాల భాస్కర్, ప్రొఫెసర్ రాజేందర్ సింగ్ ఉపన్యాసాలు మరియు కాంపిటేషనల్ బయాలజీ ఎడిటింగ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ డేటా సైన్స్ బయో రీ మెడిటేషన్ వంటి అంశాలపై ప్రత్యేక చర్చలను నిర్వహించడం జరిగిందని ప్రధానంగా జీవశాస్త్ర పరిశోధనలో కాంపిటేషన్లు పద్ధతుల ప్రాముఖ్యతను జీవశాస్త్రంపై వాటి ప్రభావాలను తెలియజేయడం జరిగిందని పేర్కొన్నారు ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన కన్వీనర్ డాక్టర్ నాగప్రసాద్, కో కన్వీనర్ డాక్టర్ వై. రమేష్ బాబు, ఆర్గనైజింగ్ సెక్రెటరీ డాక్టర్ మిథున్ కుమార్ రాథోడ్, కళాశాల అధ్యాపక బృందము , ఎమ్మెస్సీ జువాలజీ , కంప్యూటర్ సైన్స్ విద్యార్థిని విద్యార్థులు, ఎన్సిసి క్యాడెట్లు పాల్గొన్నారు.

# ప్రజా పలన ప్రగతి






## రంగారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ కూన వనిత సంతోష్ కుమార్

సంగారెడ్డి టౌన్ మార్చి 06 (జనం సాక్షి)

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక' 99 రోజుల ప్రత్యేక కార్యాచరణ కార్యక్రమంసంగారెడ్డి మున్సిపల్ కార్యాలయం ఎదుట చైర్ పర్సన్ కూన వనిత సంతోష్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలన పాలన ప్రణాళిక ను సందేశాన్ని వినిపించారు, కౌన్సిల్ సభ్యులు, ఉద్యోగులు, ప్రజా ప్రతినిధుల చే ప్రతిజ్ఞ చేయించారు. చెయ్యబోయే పనుల ప్రణాళికను ప్రవేశపెట్టారు మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక' 99 రోజుల ప్రత్యేక కార్యాచరణ యాక్షన్ ప్లాన్ మార్చి 6,2026 నుండి జూన్ 12,2026 వరకు సాగే విస్తృత స్థాయి అభివృద్ధి , సంక్షేమ , ముగింపు: జూన్ 12, 2026 పరిశుద్ధ ఆరోగ్య రేషన్ కార్డు ఇందిరమ్మను ఉచిత విద్యుత్, పిల్లల భద్రత డ్రగ్స్ రహిత అవగాహన అనుచరణ ఉంటుందని అన్నారు. మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల తర్వాత అభివృద్ధి కోసం అందరూ కలసి పనిచేయాలి

## - సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ - పంచాయతీ నూతన భవనం ప్రారంభం



సంగారెడ్డి టౌన్ మార్చి 06 (జనం సాక్షి)
ఎన్నికల వరకే రాజకీయాలు... ఎన్నికల తర్వాత అభివృద్ధి కోసం అందరూ కలసి పనిచేయాలని సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ అన్నారు. కంది మండలం చిమ్నాపూర్ గ్రామ పంచాయతీ నూతన భవనాన్ని సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ఘనంగా శుక్రవారం ప్రారంభించారు. స్థానిక గ్రామ సర్పంచ్ కృష్ణ గౌడ్ అధ్యక్షతన నూతన పంచాయతీ భవనం ప్రారంభోత్సవ. కార్యక్రమానికి నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి పంచాయతీ వ్యవస్థ ఎంతో కీలకమని అన్నారు.

ఎన్నికలు ముగిసిన తర్వాత రాజకీయ విభేదాలను పక్కన పెట్టి గ్రామ అభివృద్ధి కోసం అందరూ కలసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రజలు మనపై నమ్మకం ఉంచి ఆశీర్వదించి గెలిపించారని, వారి ఆశలు నెరవేర్చడం మన బాధ్యత అని పేర్కొన్నారు.నూతన పంచాయతీ భవనం ద్వారా గ్రామ ప్రజలకు మెరుగైన సేవలు అందుతాయని తెలిపారు. గ్రామ అభివృద్ధికి అన్ని విధాలుగా సహకరిస్తామని హామీ ఇచ్చారు. అలాగే గ్రామంలో స్కూల్ భవన నిర్మాణానికి కూడా పూర్తి సహకారం అందిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు కలసికట్టుగా పనిచేస్తే గ్రామం మరింత అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.అనంతరం గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యే ని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, మాజీ గ్రంధాలయ సంస్థ చైర్మన్ నరహరి రెడ్డి, మం.పార్టీ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ కొండల్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రభాకర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రాంచేందర్ నాయక్, ఆంజనేయులు, ఉప సర్పంచ్ మోతిలాల్, మాజీ జడ్పీటీసీ మనోహర్ గౌడ్



,సుధీర్ రెడ్డి ,సాయిగౌడ్, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు వేగవంతం చేయాలంటే.. యాక్షన్ ప్లాన్ అమలు కీలకం

**టీజీఐఐసీ చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి**

సంగారెడ్డి టౌన్ మార్చి 06 (జనం సాక్షి)
క్షేత్రస్థాయిలో అభివృద్ధి పనులను వేగవంతం చేయడానికి ప్రభుత్వం చేపట్టిన యాక్షన్ ప్లాన్ అమలు కీలకమని టీజీఐఐసీ చైర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డి అన్నారు. కలెక్టరేట్లో శుక్రవారం నిర్వహించిన ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక సన్నాహక సమావేశంలో ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్జి మంత్రి వివేక్ వెంకట స్వామితో కలిసి ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...ప్రభుత్వం రూపొందించిన యాక్షన్ ప్లాన్ ద్వారా ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలు మరింత సమర్థవంతంగా అమలు కావాలని ఆమె అన్నారు. ప్రతి శాఖ అధికారి సమయపాలన పాటిస్తూ, అప్పగించిన బాధ్యతలను నిబద్ధతతో పూర్తి చేయాలని సూచించారు.గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా అధికారులు పనిచేయాలని నిర్మల జగ్గారెడ్డి సూచించారు. ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు ప్రత్యక్షంగా ఉపయోగపడేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లా అభివృద్ధికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని ఆమె స్పష్టం చేశారు. యాక్షన్ ప్లాన్‌లో నిర్ణయించిన లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని సమావేశంలో అధికారులకు దిశానిర్దేశం చేశారు. జిల్లా అభివృద్ధికి సమిష్టిగా పనిచేయాలి ఇంచార్జి మంత్రి వివేక్ వెంకట స్వామి ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికను విజయవంతంగా అమలు చేయడానికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమిష్టిగా కృషి చేయాలని ఉమ్మడి మెదక్



జిల్లా ఇంచార్జీ మంత్రి వివేక్ వెంకట స్వామి అన్నారు. ప్రజలకు అందుతున్న ప్రభుత్వ సేవల్లో పారదర్శకత ఉండాలన్నారు. ఎక్కడైనా సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజా పాలన కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటికి తక్షణ పరిష్కారం చూపడం ప్రభుత్వ లక్ష్యమని మంత్రి తెలిపారు. జిల్లాలో అభివృద్ధి పనులు వేగవంతం చేయడంతో పాటు పేద ప్రజలకు అందే సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేయాలని చెప్పారు. అధికారులు గ్రామాల వారీగా ప్రజల అవసరాలను గుర్తించి ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. ప్రగతి ప్రణాళిక కార్యక్రమం విజయవంతం కావడానికి సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఎంపీలు సురేష్ శెట్కార్, రఘునందన్ రావు, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, ఎమ్మెల్యేలు రోహిత్ రావు, సంజీవ రెడ్డి, ఉమ్మడి మెదక్ జిల్లా కలెక్టర్లు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# పారిశుధ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

**పేట మున్సిపల్ చైర్ పర్సన్ కొండా శ్వేత సత్యయాదవ్**



నారాయణపేట మార్చి 6(జనం సాక్షి): పారిశుధ్యం పట్ల అందరూ శ్రద్ధ తీసుకోవాలని నారాయణపేట మున్సిపల్ చైర్ పర్సన్ కొండా శ్వేత సత్యయాదవ్ అన్నారు.శుక్రవారం ఒకటవ వార్డులో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా వార్డు కౌన్సిలర్ సత్య రఘుపాల్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పారిశుధ్యంపై వార్డు ప్రజలతో మున్సిపల్ చైర్ పర్సన్ కొండా శ్వేత సత్యయాదవ్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజా ఆరోగ్యం కోసం సిబ్బంది,ప్రజలు పారిశుధ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ఎవరి ఇంటి పరిసరాలు వారు శుభ్రంగా ఉంచుకోవాలని చెత్తను రోడ్డుపై వేయకుండా చెత్త ట్రాక్టర్లలో వేసి శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. మున్సిపల్ సిబ్బంది పారిశుధ్యం పనుల పట్ల నిర్లక్ష్యం చేయవద్దని అన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ మంజుల జి ఆర్ రెడ్డి,2వ వార్డు కౌన్సిలర్ సౌజన్య,మేనేజర్ అజీమ్,సూపర్వైజర్ శ్రీధర్ పాల్గొన్నారు.



# దాతల సహకారంతో పాఠశాల అభివృద్ధి

**- ప్రధానోపాధ్యాయులు మన్మధ కిషోర్**

నాగల్గిద్ద మార్చి 06 (జనం సాక్షి) : ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల కోసం, పాఠశాల మౌలిక వసతుల కల్పనకై నిరంతరము దాతల సహకారం అందించడం అభినందనీయమని జడ్.పి.హెచ్.ఎస్ నారాయణఖేడ్ ప్రధానో పాధ్యాయులు మన్మధ కిషోర్ అన్నారు. శుక్రవారం నాడు చంద్రశేఖర్ ఆచార్య మిత్రులు సాఫ్ట్వేర్ ఉద్యోగి సహకారంతో 10 వేల విలువగల ఇన్సు లేటర్ పరికరాన్ని పాఠశాలకు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ ఈ విద్యా సంవత్సరం దాతల సహకారంతో 900 మంది విద్యార్థు లకు బ్యాగులు విద్యా సామాగ్రి, ఆంగ్ల నిఘంటువులు, క్రీడా సామాగ్రీ, క్రీడా దుస్తులు , ఇలా అనేక వసతులు కలిగించడం జరిగింద న్నారు. పీఎం శ్రీ పథకం ద్వారా విద్యార్థులకు వివిధ ప్రాంతాలకు విజ్ఞాన విహారయాత్ర తీసుకెళ్లడం జరిగిందని అదేవిధంగా ఈరోజు ఇండస్ట్రియల్ విజిట్ లో భాగంగా హైదరాబాద్ లో అనూస్ బ్యూటిషియన్ కేంద్రాన్ని సందర్శించడం కోసం విద్యార్థులు వెళ్లారన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజశేఖర్, చంద్రశేఖర్, దస్సింగ్ , చరణ్ సింగ్ అశోక్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# అల్ ఇండియా యుపిఎస్‌సి పరీక్షలో 682 ర్యాంక్ సాధించిన ఎంపిడిఓ



ఖిల్లా ఘనపురం, 6, మార్చ్, (జనం సాక్షి)
ఖిల్లా ఘనపురం మండలంలో ఎంపిడిఓగా విధులు నిర్వహిస్తున్న విజయ్ సింహ రెడ్డి అల్ ఇండియా యుపిఎస్‌సి పరీక్షలలో ఉత్తమ ప్రతిభ కనబర్చి 682 ర్యాంకును సాధించినట్లు శుక్రవారం మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది ఎంపిఓ రాజు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది ఎంపిడిఓ విజయ్ సింహ రెడ్డికి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యాలయ సిబ్బంది సునీత ఎంపీఓ రాజు పాల్గొన్నారు.

# గ్రామాల్లో భద్రత కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

నారాయణపేట మార్చి6(జనం సాక్షి):
గ్రామాల్లో భద్రత కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని నారాయణపేట టౌన్ ఎస్సై వెంకటేశ్వర్లు,రూరల్ ఎస్సై రాముడు తెలిపారు. జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాల మేరకు నారాయణ పేట మండల పరిధిలోని సర్పంచులు, గ్రామ పెద్దలు, దేవాలయాల ఆర్గనైజర్స్‌తో నారాయణపేట టౌన్ ఎస్సై వెంకటేశ్వర్లు, రూరల్ ఎస్సై రాముడు పోలీస్ స్టేషన్లో ప్రత్యేక సమావేశం నిర్వహిం చి గ్రామాల్లో భద్రత పై దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ గ్రామాల్లో శాంతి భద్రత పరిరక్షణలో సర్పంచులు, గ్రామ పెద్దలు పోలీస్ శాఖకు పూర్తి సహకారం అందించా లని కోరారు. గ్రామాల్లో భద్రతను బలోపేతం చేయ దానికి సీసీ కెమెరాలు ఏర్పా టు చేసుకోవాలని సూచించారు. ఒక సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని, నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు ఎంతో ఉపయో గకరంగా ఉంటాయని తెలిపారు.ఇటీవల దేవాల యాల్లో జరుగుతున్న దొంగతనాల నేపథ్యంలో గ్రామాల్లోని దేవాలయాల వద్ద ప్రత్యేకంగా లాకింగ్ సిస్టమ్ ఏర్పాటు చేసుకోవాలని, విలువైన ఆభరణాలు ఉంటే బ్యాంకు లాఖరులో ఉంచాలని ఉత్సవాల సమయంలో తీసుకోవాలని తెలిపారు. అలాగే గ్రామాలలో అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తులు గ్రామాలకు వచ్చినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.అలాగే గ్రామాల్లో శాంతి భద్రత పరిరక్షణకు గ్రామ ప్రజలు పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు.ఈ సమావేశంలో సర్పంచులు, గ్రామ పెద్దలు, దేవాలయాల నిర్వాహకులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.





## మిషన్ భగీరథ పైప్ లైన్ పనులకు శ్రీకారం

మక్తల్, మార్చి 06 (జనంసాక్షి)
మక్తల్ మున్సిపాలిటీ పరిధిలోని 16 వ వార్డులో మంత్రి వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు మిషన్ భగీరథ పైప్ లైన్ పనులను మున్సిపల్ చైర్ పర్సన్ వాకిటి మానస హనుమంతు, స్థానిక వార్డు కౌన్సిలర్ అల్కురి పావని ప్రారంభించారు. నగరాభివృద్ధి నిధులలో భాగంగా 15 లక్షల రూపాయల నిధులతో 900 మీటర్ల మేర మిషన్ భగీరథ పైప్ లైన్ పనులను ప్రారంభించినట్లు స్థానిక కౌన్సిలర్ అల్కురి పావని తెలిపారు. దీంతోపాటు దాదాపు కోటి రూపాయల మేరకు మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డులలో పనులు ప్రారంభించామని తెలిపారు. మంత్రి వాకిటి శ్రీహరి సహకారంతో త్వరలోనే 16వ వార్డులో మరిన్ని అభివృద్ధి పనులకు చర్యలు చేపడతామని సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్లు కలాల్ శ్రీవిద్య నిరంజన్ గౌడ్, సరిత గోవిందరావు, రహీం పటేల్, వెంకటేశ్వర్లు, మహేష్, మార్కెట్ వైస్ చైర్మన్ గణేష్ కుమార్, నాయకులు అమర్ రెడ్డి, నీలప్ప, కట్టా సురేష్ గుప్తా, వల్లంపల్లి లక్ష్మణ్, మార్కెట్ డైరెక్టర్లు శాలంబిన్ ఉమర్, ఫయాజ్, నేతలు అన్మోద్దీన్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## పది విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు,పెన్నులు పంపిణీ

నారాయణపేట మార్చి 6(జనం సాక్షి):
నారాయణపేట మండలం జాజాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదోతరగతి పరీక్షలు రాసే విద్యార్థులకు శుక్రవారం అంగన్వాడీ టీచర్ ఆవుటి ఉషారాణి వసంత కుమార్ దంపతులు 82 మంది విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ లను పెన్నులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఉషారాణి మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులు ఏకాగ్రతతో పరీ క్షలు రాసి ఉత్తమ ఫలితాలు సాధించి గ్రామానికి పాఠశా లకు మంచి పేరు తీసుకుని రావాలని అన్నారు. విద్యా ర్థులకు పదవ తరగతి చాలా కీలకమైనదని మంచి మార్కులు సాధించడం ద్వారా ఉన్నత విద్యకు గట్టి పునాది అవుతుందని అన్నారు. విద్యార్థులు భవిష్యత్తులో పదో తరగతి ఉత్తీర్ణులై తమకిష్టమైన టువంటి కోర్సును ఎన్నుకొని జీవితంలో రాణించాలని అన్నారు. పాఠశాల ప్రధానో పాధ్యా యులు భారతి మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షలకు ప్యాడ్లను పెన్నుల ను పంపిణీ చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యా యులు మధుసూదన్ భాను ప్రకాష్ లక్ష్మణ్ నరసింహ నర్సింలు ప్రతాప్ నిర్మల శశిరేఖ శ్రీదేవి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# అల్లాదుర్గంలో ప్రత్యేక ఆరోగ్య శిబిరం



అల్లాదుర్గం మార్చి 6 (జనంసాక్షి)
అల్లాదుర్గం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం ప్రత్యేక ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో ప్రత్యేక వైద్యులు 153 మంది ఓపి రోగులను పరీక్షించి 22 మంది రోగులకు జిల్లా జనరల్ ఆసుపత్రికి రెఫర్ చేశారు. ఈ క్యాంపులో జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ అనిల, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ నవ్య, డాక్టర్ అశ్విని, డాక్టర్ షారఫొద్దీన్, క్యాంపు డాక్టర్స్ షిప్ర, స్వర్ణలత, అనుష్, రాఘవేంద్రరెడ్డి, వసుధ భారద్వాజ్, తిరుమలేష్ వీరితో పాటు పి,ఎచ్, సి, ఎంఎల్ఎచ్‌పిలు సిబ్బంది పాల్గొన్నారు.

## పెబ్బేరు పట్టణ అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ

**మున్సిపల్ చైర్మన్ అక్కి వినతి**



పెబ్బేరు మార్చి 6 (జనం సాక్షి)
పెబ్బేరు పట్టణ అభివృద్ధి పై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు.
పట్టణ అభివృద్ధికి అవసరమైన ప్రత్యేక నిధులను మంజూరు చేయాలని కోరుతూ మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ వైస్ చైర్మన్ సుమతి ఎల్లారెడ్డి, పెబ్బేర్ మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రమోదిని జిల్లా ఇన్చార్జి మంత్రి దామోదర్ రాజనర్సింహని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, వనపర్తి డిసిసి అధ్యక్షులు శివసేనారెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు.
మహబూబ్ నగర్ లోని మంత్రి నివాసంలో జరిగిన ఈ భేటీలో మున్సిపాలిటీ పరిధిలో పెండింగ్‌లో ఉన్న పలు కీలక సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.. పట్టణంలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా మౌలిక సదుపాయాల కల్పనకు మరిన్ని నిధులు అవసరమని మంత్రికి వివరించారు. చైర్మన్ విజ్ఞప్తిపై ఇన్చార్జి మంత్రి సానుకూలంగా స్పందించారు. పట్టణ ప్రగతిలో భాగంగా ప్రాధాన్యత క్రమంలో నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనుల నివేదికలను వెంటనే ప్రభుత్వానికి సమర్పించాలని అధికారులను ఆదేశించారు. మున్సిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

## దౌల్తాబాద్ పిహెచ్‌సిలో ఆరోగ్య వైద్య శిబిరం



హత్నూర, మార్చి 6 (జనం సాక్షి)
ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా దౌల్తాబాద్ ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం ఆరోగ్య వైద్య శిబిరాన్ని నిర్వహించారు. సంగారెడ్డి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు ప్రోగ్రాం ఆఫీసర్ శశాంక్,జిల్లా ఉప వైద్యాధికారి సునంద,స్త్రీ వైద్య నిపుణురాలు శాలిని రెడ్డి, ఫిజీషియన్ సురేష్, ఆర్థోపెడిక్ వైద్యులు హర్షచంద్రన్, దంత వైద్యులు నూరు మహమ్మద్ లు శిబిరంలో పాల్గొని ప్రజలకు వైద్య సేవలు అందించారు.కార్యక్రమంలో సర్పంచ్ వావిలాల సంగీత, ఉప సర్పంచ్ శంకర్ గౌడ్ పీహెచ్ సీ వైద్యురాలు హిమ బదు, మనీషా, సిబ్బంది ఉమాకాంత్ ప్రభాకర్ రావు, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.



## శాంతి భద్రతల పరిరక్షణలో సర్పంచుల పాత్ర కీలకం

**సీఐ రామ్ లాల్**

మక్తల్, మార్చి 06 (జనంసాక్షి)
మక్తల్ పోలీస్ స్టేషన్‌లో మండల పరిధిలోని సర్పంచులు, గ్రామ పెద్దలు, యువత, పూజారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.
కొత్త వ్యక్తులు ఎవరైనా వచ్చిన షెల్టర్ తీసుకున్న వారి సమాచారం ఇవ్వాలని సూచించారు. ఇటీవల కొన్ని గ్రామాల్లోని దేవాలయాల్లో చోటుచేసుకుంటున్న వరుస దొంగతనాల నేపథ్యంలో గ్రామ భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. సైబర్ నేరాల నివారణ, మత్తు పదార్థాలకు దూరంగా ఉండడం, సీసీ కెమెరాల ప్రాముఖ్యత వివరించి గ్రామాలలో స్వచ్ఛందంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఒక సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని అందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని సిఐ తెలిపారు. గ్రామాల్లో అప్రమత్తత పెంపొందించడం ద్వారా నేరాలను సమర్థవంతంగా అరికట్టవచ్చని పోలీస్ అధికారులు తెలిపారు. గ్రామ దేవాలయాలు మన ఆధ్యాత్మిక సంపద అని, వాటి రక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని సీఐ పేర్కొన్నారు. దేవాలయాల్లో జరుగుతున్న చోరీలను నివారించేందుకు గ్రామస్థులు జాగ్రత్తగా ఉండాలని సూచించారు.
రాత్రి వేళల్లో అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై నిఘా ఉంచాలని, ఏవైనా అనుమానాస్పద పరిస్థితులు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. గ్రామ సంపదను, ఆధ్యాత్మిక వారసత్వాన్ని కాపాడుకోవడానికి ప్రతి గ్రామస్థుడు సహకరించాలని సమావేశంలో పెద్దలు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మక్తల్ ఎస్ఐ భాగ్య లక్ష్మి రెడ్డి, గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, పెద్దలు, పూజారులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక

అమరచింత జనం సాక్షి మున్సిపాలిటీ పట్టణ కేంద్రంలోని శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక జూన్ 12 వరకు 99 రోజుల పాటు ఈ యొక్క ప్రోగ్రామ్ నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. మున్సిపాలిటీ కేంద్రంలోని పదో వార్డులోని మున్సిపల్ చైర్మన్ జింక సువర్ణ రవి యాదవ్ డ్రైనేజీని పరిశీలించారు. పరిసరాల పరిశుభ్రత డ్రైనేజీ నుంచి దుర్వాసన రాకుండా మరమ్మతులు చేస్తామని కాలనీవాసులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ప్రజాప్రతినిధులు కలిసిర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు అధికారులు కలిసి తాసిల్దారు కార్యాలయం నుంచి జడ్పీ హెచ్ ఎస్ పాఠశాల వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహం దగ్గర అంబేద్కర్ విగ్రహానికి గాంధీ విగ్రహానికి మున్సిపల్ చైర్మన్ జింక సువర్ణ రవి యాదవ



పట్టణ అధ్యక్షులు అరుణ్ కుమార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మహేందర్ రెడ్డి రమేష్ మైపాల్ కమలాకర్ గౌడ్ ఎస్సై స్వాతి పూలమాలలు వేశారు. మున్సిపల్ కమిషనర్ నూరు నజీబ్ తాసిల్దార్ రవికుమార్ ఎంపీడీవో శ్రీనివాసులు అంగన్వాడీ ఆశా వర్కర్లు ఎన్జీవో సమస్త కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

అచ్చంపేట మార్చ్ 6 (జనం సాక్షి) మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో శుక్రవారం స్వయం పరిపాలన దినోత్సవం జరుపుకున్నట్లు పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు బాలస్వామి తెలిపారు స్వయం పరిపాలన భాగంగా ప్రధాన ఉపాధ్యాయులుగా ప్రేమ్ రక్షిత్ జిల్లా విద్యాశాఖ అధికారిగా లోకేష్ విద్యాశాఖ మంత్రిగా అనుష్క ఆర్జెడిగా అంజలి కలెక్టర్ తేజస్విని ఎంఈఓ గా హారిక డిప్యూటీ ఈవోగా శ్రీలత మరియు మరో 35 మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందజేశారు కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ చెక్కుల అందజేత





### నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుల్ల రాజేష్ రెడ్డి

నాగర్ కర్నూల్, మార్చి 6 (జనంసాక్షి): నాగర్ కర్నూల్ పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల విద్యా అభ్యున్నతికి అందిస్తున్న ఫీజు రీయింబర్స్మెంట్ పథకంలో భాగంగా విడుదలైన (ఆర్ టి ఎఫ్) చెక్కులను విద్యార్థులకు పంపిణీ చేసిన నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డా. కూచుకుళ్ల రాజేష్ రెడ్డి. ఈ సందర్భంగా కళాశాలలోని రాజ, దీజ మరియు మైనారిటీ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు కళాశాల సమీపంలోని బస్ స్టాప్ వద్ద బస్సులు ఆగడం లేదని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే డా. రాజేష్ రెడ్డి సంబంధిత డీఎం కి ఫోన్ చేసి కళాశాల విద్యార్థుల సౌకర్యార్థం బస్సులు ఆగేలా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం విద్యార్థులు మాట్లాడుతూ, ఎమ్మెల్యే తండ్రి ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్ రెడ్డి, కూచుకుళ్ల ఫౌండేషన్ ద్వారా విద్యార్థులకు అనేక సౌకర్యాలు కల్పించారని తెలిపారు. విద్యార్థుల పట్ల ఎల్లప్పుడూ శ్రద్ధ చూపుతున్న ఎమ్మెల్యే డా. రాజేష్ రెడ్డి కి వారు



కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమణ రావు, మునిసిపల్ చైర్మన్ తీగల సునేంద్ర, వైస్ చైర్మన్ బాదం రమేష్, స్థానిక కౌన్సిలర్లు, నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆరవ రోజుకి చేరిన విద్యుత్ మీటర్ల కార్మికుల సమ్మె



మల్దకల్ మార్చి 6 (జనంసాక్షి)తెలంగాణ విద్యుత్ మీటర్స్ కార్మికులు చేస్తున్నసమ్మె శుక్రవారం ఆరోవ రోజుకి చేరింది. జోగులాంబ గద్వాల్ మల్దకల్ మండలంలోని ఏఈ ఆపరేషన్ విద్యుత్ మీటర్ల యొక్క ఆరవ రోజు ధర్నా కొనసాగుతుంది. తెలంగాణ విద్యుత్ మీటర్ రీడర్ ల యొక్క సమస్యలు ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని, మీటర్ రీడర్ల సమస్యలు వెంటనే పరిష్కరించాలని మీటర్ రీడర్స్ ధర్నాచేస్తున్నారు. తెలంగాణలో మొత్తం 2800 మంది మీటర్ రీడర్స్ కార్మికులు ఉన్నారు వారికి ప్రభుత్వం నెలకు 2000 నెలకు 4000 వరకు జీతం వస్తుంది. తెలంగాణలోని అత్యంత తక్కువ జీతం తీసుకుంటూ విద్యుత్ మీటర్స్ కార్మికులు మాత్రమే అంత తక్కువ జీతానికి పనిచేస్తున్నారు. ప్రభుత్వం మీటర్స్ సమస్యలు తొందరగా పరిష్కరించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సమ్మెలో మల్దకల్ మండలం ఉపాధ్యక్షుడు వెంకటేష్, అధ్యక్షుడు వెంకటేష్, కార్యదర్శి అశోక్, కార్యదర్శిలు ఎం శివ, మల్దకల్, నరేష్, తిరుమలేష్, ఎనుముల ఆంజనేయులు, వీరేష్, జయరాజ్, పరశురాముడు, తిరుమలేష్ సమ్మెలో తదితరులు పాల్గొన్నారు.

# అందురు కలిసి ప్రజాపాలన- ప్రగతి ప్రణాళికను విజయవంతం చేయాలి

### అదనపు కలెక్టర్ ఫణీందర్ రెడ్డి

నారాయణపేట జిల్లా బ్యూరో మార్చి 6(జనం సాక్షి): అందరూ కలిసి ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ ప్రణాళికను విజయవంతం చేయాలని స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ ఫణిందర్ రెడ్డి కోరారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మార్చి 6 నుండి 31 వరకు జిల్లాలోని అన్ని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా ఒకరోజు ఆరు రకాల ప్రత్యేక వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ఇందుకు గాను నిపుణులైన డాక్టర్స్ ను పిలిపించడం జరిగిందని, ముఖ్యంగా డెంటల్, ఓబీజీ, ఆర్తో ,ఆప్తమాలజీ, పీడియాట్రిషన్ డాక్టర్ల చేత వైద్య పరీక్షలు నిర్వహించడమే కాకుండా, మందులు, తదుపరి వైద్య సేవలను అందిస్తున్నట్లు చెప్పారు. రోగులు ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ చేసుకోవడం ద్వారా ప్రత్యేకంగా ఒక ఐడి నెంబర్ ఇవ్వడం జరుగుతుందని, దాని ఆధారంగా వైద్య



సేవలు అందించడంతోపాటు, భవిష్యత్తులో కూడా వైద్య సేవలు అందించనున్నట్లు వెల్లడించారు .స్పెషలిస్ట్ డాక్టర్లు ప్రతిరోజు రెండు, మూడు పీహెచ్సీలను కవర్ చేస్తూ ఇలా అన్నిపీ హెచ్ సిలను కవర్ చేయడం జరుగుతుందని చెప్పారు. ప్రజాపాలన- ప్రగతి ప్రణాళికలో భాగంగా శుక్రవారం నుండి అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, స్థానిక సంస్థలు, గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలలో పరిశుభ్రత కార్యక్రమాలను చేపట్టడం జరుగుతున్నదని, అంతేకాక ఫైళ్ల పరిష్కారం కూడా చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. జిల్లాలోని ప్రజాప్రతినిధులు, అధికారులు అందరి సమన్వయంతో ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. శుక్రవారం మహబూబ్ నగర్ జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి/ఉమ్మడి పాలమూరు జిల్లా ఇంచార్జ్ మంత్రి దామోదర రాజనర్సింహ ఆధ్వర్యంలో జరిగిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో పాల్గొన్నారు. నారాయణ పేట జిల్లా లో శుక్రవారం నుంచి 99 రోజుల పాటు10 థీమ్స్ పై చేపట్టే కార్యక్రమాల గురించి మంత్రికి అదనపు కలెక్టర్ వివరించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను, ఆర్డీవో రామచందర్ నాయక్, డీఎస్పీ నల్లపు లింగయ్య, డిఆర్డిఓ మొగులప్ప, డిపివో సుధాకర్ రెడ్డి, డిఇఓ గోవిందరాజులు, డీ ఏ వో జాన్ సుధాకర్, సివిల్ సప్లై అధికారులు బాల్ రాజ్, సైదులు, హౌసింగ్ పీడీ శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు స్ప్రింక్లర్ పైపులు పంపిణీ

### - నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుల్ల రాజేష్ రెడ్డి

నాగర్ కర్నూల్, మార్చి 6 (జనంసాక్షి):
నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తిమ్మాజిపేట్ మరియు బిజినపల్లి మండలాలకు చెందిన రైతులకు స్ప్రింక్లర్ పైపులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే, ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. కూచుకుళ్ల రాజేష్ రెడ్డి మాట్లాడారు. రైతుల సంక్షేమం మరియు వ్యవసాయ అభివృద్ధి కోసం ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని తెలిపారు. నీటి వినియోగాన్ని తగ్గిస్తూ పంటల ఉత్పత్తిని పెంచేందుకు స్ప్రింక్లర్ విధానం రైతులకు ఎంతో ఉపయోగకరమని అన్నారు. తిమ్మాజిపేట్, బిజినపల్లి మండలాల రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులను అవలంబించి మెరుగైన దిగుబడులు సాధించాలని ఆయన సూచించారు. రైతులకు అవసరమైన సహాయం అందించేందుకు తాను ఎల్లప్పుడూ ముందుంటానని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## పరిసరాల శుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత

– జకినాలపల్లి సర్పంచ్ శేఖర్ యాదవ్



ఊర్కొండ మార్చి 6, (జనం సాక్షి)
గ్రామంలోనీ ప్రతి వార్డులో పారిశుద్ధ్యం పట్ల జాగ్రత్తలు వహించాలని జకీనాలపల్లి సర్పంచ్ కదిరే శేఖర్ యాదవ్ అన్నారు.ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ లో భాగంగా గ్రామంలో పారిశుధ్యంత్రాగు నీటి సమస్యపై జకినాలపల్లి గ్రామ సర్పంచ్ కదిరే శేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో పారిశుధ్య పనులను చేపట్టడం జరిగింది.గ్రామ పంచాయతి లోపల మరియు పరిసరాలు శుభ్రం చేయడం జరిగింది. గ్రామపంచాయతీ ఆఫీసు లోపల నిరూపయోగంలో ఉన్న వ్యర్తాలను తొలగించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ పోలే రాజశేఖర్. పంచాయతీ కార్యదర్శి మహమ్మద్ ముస్తఫా. వార్డు సభ్యులు ఉమ్మెంతల వెంకటేష్. తలసాని కల్పన , గ్రామ యువకులు పోలే రాజు.పోలే శ్రీశైలం.పోలే అర్జున్.గణేష్.గౌస్ గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## అంగన్వాడి చిన్నారులకు కుర్చీలు వితరణ



వెల్దండ మార్చి 06 ( జనంసాక్షి ) :
వెల్దండ మండల పరిధిలోని చెరుకూరు గ్రామంలో గల అంగన్వాడీ కేంద్రానికి శుక్రవారం ఆ గ్రామ సర్పంచ్ బచ్చలకూర శ్రీనివాస్ అంగన్వాడి చిన్నారులకు 15 కుర్చీలు వితరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అంగన్వాడి కేంద్రాల బలోపేతం కృషి చేస్తుందని, దాతలు సహకరిస్తే కేంద్రాల్లో మరింత వసతులు చిన్నారులకు ఏర్పడతాయని అన్నారు. చిన్నారులకు కుర్చీలు వితరణ చేయడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కొండల్, లాలయ్య, రమేష్, జంగయ్య, అంగన్వాడీ టీచర్ లక్ష్మమ్మ, ఆయా సాబేర, చిన్నారుల తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## 99 రోజుల ప్రజా పాలన-ప్రగతి ప్రాణాలిక కార్యక్రమం విద్యార్థుల చేత ర్యాలీ

శ్రీరంగాపూర్ మార్చి 6 జనం సాక్షి.
శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రాణాలిక కార్యక్రమం ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని గ్రామ సర్పంచ్ ముంతా మద్దిలేటి యాదవ్ ఆధ్వర్యంలో విద్యార్థుల చేత హై స్కూల్ హై స్కూల్ నుండి గాంధీ చౌరస్తా వరకు విద్యార్థుల చేత ర్యాలీ నిర్వహించారు . గ్రామంలో ఉన్న సమస్యలను 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని గ్రామ సర్పంచ్ ముంతా మద్దిలేటి యాదవ్, తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రాజు మరియు ఎంపీడీవో రవి నారాయణ, స్కూలు ఉపాధ్యాయ బృందం తదితరులుఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.



## తార కళాశాలలో ముగిసిన రెండు రోజుల జాతీయ సదస్సు



సంగారెడ్డి, మార్చు 06( జనం సాక్షి )
తారా ప్రభుత్వ కళాశాల సంగారెడ్డిలో కంప్యూటర్ సైన్స్ విభాగము, జీవశాస్త్ర విభాగం సంయుక్త ఆధ్వర్యంలో ద ఫ్యూచర్ ఆఫ్ లైఫ్ సైన్స్ ఇంటెగ్రేటింగ్ కాంపిటేషనల్ ఇంటెలిజెన్స్ అండ్ బయోలాజికల్ రీసెర్చ్ అనే అంశముపై నిర్వహించిన రెండు రోజుల జాతీయ సదస్సు విజయవంతంగా ముగిసిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ప్రవీణ తెలిపినారు.
తారా కళాశాల లో రెండు రోజులపాటు జరిగిన జాతీయ సదస్సులో దేశములోని వివిధ విశ్వవిద్యాలయాలు మరియు రాష్ట్రములోని వివిధ విశ్వవిద్యాలయాలు నుండి వచ్చిన అధ్యాపకులు మరియు పరిశోధకులు పై అంశముపై తమ పరిశోధనా పత్రాలను జాతీయ సదస్సులో సమర్పించడం జరిగిందని త్వరలో ఈ పరిశోధనా పత్రాలకు సంబంధించి ఐఎస్బిఎన్ నంబర్తో ప్రత్యేక మ్యాగజిన్ ను విడుదల చేస్తామని తెలిపినారు.
ఈ సదస్సులో ప్రొఫెసర్ బాల భాస్కర్, ప్రొఫెసర్ రాజేందర్ సింగ్ గారి ఉపన్యాసాలు మరియు కాంపిటేషనల్ బయాలజీ ఎడిటింగ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ డేటా సైన్స్ బయో రీ మెడిటేషన్ వంటి అంశాలపై ప్రత్యేక చర్చలను నిర్వహించడం జరిగిందని ప్రధానంగా జీవశాస్త్ర పరిశోధనలో కాంపిటేషన్ల పద్ధతుల ప్రాముఖ్యతను జీవశాస్త్రంపై వాటి ప్రభావాలను తెలియజేయడం జరిగిందని పేర్కొన్నారు ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన కన్వీనర్ డాక్టర్ నాగప్రసాద్, కో కన్వీనర్ డాక్టర్ వై. రమేష్ బాబు, ఆర్గనైజింగ్ సెక్రెటరీ డాక్టర్ మిథున్ కుమార్ రాథోడ్, కళాశాల అధ్యాపక బృందము , ఎమ్మెస్సీ జువాలజీ, కంప్యూటర్ సైన్స్ విద్యార్థిని విద్యార్థులు, ఎన్సిసి క్యాడెట్లు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ



తూప్రాన్, మార్చి, 6.( జనం సాక్షి):::
తూప్రాన్ పట్టణంలోని 14వ వార్డులో పేదల గృహ కలను సాకారం చేసే దిశగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా 14వ వార్డు కౌన్సిలర్ దుర్గం నగేష్, నాచారం దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ లయన్ పల్లెర్ల రవీందర్ గుప్త, కౌన్సిలర్లు బొడ్డు జ్యోత్స్న వేణు, రామునిగారి స్వప్న నాగరాజు గౌడ్ పాల్గొన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ నాయకులు నాచారం దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ లయన్ పల్లెర్ల రవీందర్ గుప్త, కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీనివాస్, రామునిగారి శ్రీశైలం గౌడ్, జింక మల్లేశం, బాయికాడి నర్సింలు, మగ్రి ఓంప్రకాష్, జగ్గన్నగారి దామోదర్ రెడ్డి, రామునిగారి చిన్న నాగరాజు గౌడ్, వెంకటాపూర్ శ్రీకాంత్ రెడ్డి, షారుక్ ఖాన్, కొక్కొండ దీపక్ రెడ్డి, సాధ వెంకటరాములు, బొల్లెభోయిన మల్లేష్ యాదవ్, ఆబోతుపల్లి కే.నర్సింగ రావు, చిట్టిమిల్ల అనిల్ కుమార్, కుమ్మరి బాలకృష్ణ, సత్యనారాయణ, బాయికాడి నర్సింలు, సిద్ధిరాములు, చిట్టిమిల్ల అనిల్ కుమార్, షారుక్ ఖాన్, ఆబోతుపల్లి నర్సింగ్ రావు, గుర్రం రాము, శ్రీకాంత్ రెడ్డి, మగ్రి ఓంప్రకాష్, భాయికాడి నర్సింలు, జింక మల్లేష్, జంగంపేట మహేష్ గౌడ్ తదితరులు కార్యక్రమంలో పాల్గొని ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం త్వరగా పూర్తి కావాలని ఆకాంక్షించారు.

## కరాటే అసోషియేషన్ సర్టిఫికెట్స్, బెల్ట్స్, అవార్డులను అందజేత



### హాజరైన మున్సిపల్ చైర్ పర్సన్ మునిపల్లి అంజమ్మ

సదాశివాపేట, మార్చు 06( జనం సాక్షి)
జపాన్ కరాటే అసోషియేషన్ ఆధ్వర్యంలో బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ముఖ్య అతిథులు మున్సిపల్ చైర్ పర్సన్ మునిపల్లి అంజమ్మ సత్యనారాయణ, వైస్ చైర్మన్ రేణుక చిరంజీవి, 12వ వార్డు కౌన్సిలర్ పులి మామిడి మమత ముఖ్య అతిథులుగా వచ్చేసి చిన్నారులకు సర్టిఫికెట్స్, బెల్ట్స్ ,అవార్డులను అందజేశారు. కార్యక్రమంలో స్టేట్ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ కె శంకర్ గౌడ్, చందర్ డిస్టిక్, లింగం, శేఖర్, రామకృష్ణ, పూజ, అనూష ఇంటర్నేషనల్ బ్లాక్ బెల్ట్ టీమ్ పాల్గొన్నారు.
అదేవిధంగా మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పిల్లోడి విశ్వనాథం మరియు నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు, విద్యార్థిని విద్యార్థులు తమ యొక్క కళను అద్భుతంగా ప్రదర్శించడం జరిగింది. పులి మామిడి మమత మాట్లాడుతూ నేటి కాలంలో మహిళల స్వీయ రక్షణ కోసం కారాటే ఎంతగానో ఉపయోగ పడుతుందని, ఇక్కడికి పంపిన పిల్లల తల్లిదండ్రులందరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## తాడూరులో ప్రత్యేక వైద్య ఆరోగ్య శిబిరం



నాగర్ కర్నూల్, మార్చి 6 (జనంసాక్షి):
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నాడు తాడూరు మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రత్యేక వైద్య నిపుణుల ఆరోగ్య శిబిరాన్ని తాడూరు గ్రామ సర్పంచ్ మల్లయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా తాడూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సంతోష్ అభిరామ్ మాట్లాడుతూ 99 రోజుల ఆరోగ్య మిషన్ కార్యక్రమంలో భాగంగా స్పెషలిస్ట్ వైద్య నిపుణులైన జనరల్ మెడిసిన్, స్త్రీ వైద్యనిపుణులు, శిశు వైద్యులు, దంత వైద్యులు, కంటి, ఎముకల వైద్య నిపుణులిచే ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. తాడూరు మండలంలోని వివిధ గ్రామాల నుంచి 181మంది అవసరమైన ప్రత్యేక వైద్యులచే ఆరోగ్య పరీక్షలు చేసుకున్నారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ ప్రోగ్రాం అధికారి డాక్టర్ కృష్ణమోహన్, డాక్టర్ రఫిక్, డాక్టర్ భరత్ కుమార్ రెడ్డి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ జిల్లా ఆసుపత్రి స్పెషలిస్ట్ వైద్య నిపుణులు డాక్టర్ శృతి, డాక్టర్ పూర్ణిమ, డాక్టర్ మహేష్ సాగర్, డాక్టర్ నరేన్, డాక్టర్ సత్యలక్ష్మి, ఆరోగ్య పర్యవేక్షకులు జ్యోతి, రజిత, ఉప సర్పంచ్ శ్రీదేవి, ఆరోగ్య సిబ్బంది మమత, రజిని అవంతి, పద్మ, సుమిత్ర, ఆరోగ్య ఉప కేంద్రాల మహిళా ఆరోగ్య కార్యకర్తలు, మిడ్ లేవల్ హెల్త్ ప్రొవైడర్లు,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



# సేవా అనే ఆలోచన మంచి నిర్ణయం

## మెదక్ లో డే కేర్ సెంటర్‌ను ప్రారంభించిన ఎంపీ, ఎమ్మెల్యే






మెదక్, మార్చి 6(జనం సాక్షి): సేవ చేయాలనే ఆలోచన రావడం గొప్ప విషయమని మెదక్ ఎంపి రఘునందన్ రావు స్పష్టం చేశారు. జిల్లా కేంద్రం లో ఏర్పాటు చేసిన ప్రణామ్ వయోవృద్ధుల డే కేర్ సెంటర్ ను ఎమ్మెల్యే రోహిత్ రావు తో కలిసి ఎంపీ రఘు నందన్ రావు శుక్రవారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ సేవా సంఘం యన్.జి.ఒ ఆధ్వర్యంలో డే కేర్ సెంటర్ ను ఏర్పాటు చేసిన నిర్వాహకులను అయన అభినందించారు. సేవ అంటే ఎటువంటి ప్రతిఫలాన్ని ఆశించకుండా నిస్వార్థ సేవ చేయడం అనే భావన . సేవా అనేది సంస్కృత పదం, దీని అర్థం 'నిస్వార్థ సేవ'. ఇటువంటి సేవలు ఇతర మానవులకు లేదా సమాజానికి ప్రయోజనం చేకూర్చడానికి నిర్వహించబడతా యన్నారు.వృద్ధులకు క్యారం బోర్డు, టేబుల్ టెన్నిస్ వంటి క్రీడలతో వారు అలసట తీర్చుకోవడంతో పాటు సమయాన్ని ఇక్కడే గడప డానికి అవకాశం కల్పించిన నిర్వాహకుల నిర్ణయం హార్శించ దగ్గ విషయమన్నారు. సేవా సంఘం కు తన వంతు సహాయ సహకారాలు ఎల్లపుడు ఉంటాయన్నారు. ఎమ్మెల్యే రోహిత్ రావు మాట్లాడుతూ సంఘం వారు కోరిన బ్యాట్రి వెహికల్ ను త్వరలోనే అందజేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ కానుగు రాధిక, వైస్ చైర్మన్ నరేష్ గౌడ్, కౌన్సిలర్ లు టీ శివ రామకృష్ణ, గంట సంపత్, సంఘ శ్రీకాంత్,డిడబ్ల్యూఓ హేమ భార్గవి, నాయకులు గడ్డం శ్రీనివాస్, నాయిని ప్రసాద్, మందుల గంగాధర్, బొజ్జ పవన్, మ్యాడం బాలకృష్ణ, సుభాష్ చంద్ర బోస్, రాగి అశోక్,సేవా సంఘం ఆర్గనైజర్ సున్నం సతీష్,(ఎన్ జి ఓ సేవ సంఘం )మేనేజర్ గోపాల్, జ్యోతి, రాజు, కామారెడ్డి సంధ్య షాహిన్ సుల్తానా, ఏఎన్ ఎం భార్గవి గంగాధర్, శ్రీధర్ సేవా సంఘం సభ్యులు సునంద, సంధ్య, సౌజన్య, గీత, అర్చన, లావణ్య సీనియర్ సిటీజన్ లు జగదీశ్ చంద్ర,కృష్ణ మూర్తి, గంగాధర్, శంకరగౌడ్,శ్రీహరి, నాగభూషణం,చోళ పవన్, గోలి కుమార్ , చంద్ర శేఖర్ ఉన్నారు.

# పేదల సొంతింటి కల నిజం చేస్తున్న ప్రజా ప్రభుత్వం

### - ప్రారంభించిన కొమ్మూరి ప్రతాప్ రెడ్డి

చేర్యాల (జనంసాక్షి) మార్చి 06 : పేదల సొంతింటి కల నిజం చేస్తున్న ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ అని నియోజకవర్గ ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని వీరన్నపేట గ్రామంలో నూతన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశానికి ముఖ్యఅతిథిగా హాజరై నూతన గృహప్రవేశాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రతాపరెడ్డి మాట్లాడుతూ.. సొంత ఇల్లు అనేది పేదింటి కళ, అలాంటి కలను నిజం చేయడానికి ప్రజా ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఎక్కడ రాజీలేకుండా ఒక్క ఇంటి నిర్మాణానికి ఐదు లక్షలు ఇస్తూ వారి ఇంటి పెద్ద కొడుకుగా ప్రజల మనసుల్లో చిరస్థానాన్ని సంపాదించుకున్నారని, రానున్న మరి కొద్ది రోజుల్లో మరిన్ని ఇందిరమ్మ ఇండ్లను పేదలకు ఇచ్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని, జనగామ నియోజకవర్గంలో ముఖ్యంగా చేర్యాల ప్రాంతానికి మరిన్ని ఇందిరమ్మ ఇండ్లు తీసుకువస్తా అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంజే మల్లేశం,



రాష్ట్ర యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ బందీగ రాకేష్ కృష్ణన్, సీనియర్ నాయకులు కాటం సంజీవయ్య,మాజీ సర్పంచ్ కొండపాక బిక్షపతి,గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పెద్దింటి రాకేష్, కాంగ్రెస్ ఎస్సీ సెల్ నాయకులు కొండపురం మధు, పోకల పరుశరాములు తదితరులు పాల్గొన్నారు.

# నర్మేట జడ్పీహెచ్‌ఎస్‌లో స్వపరిపాలన దినోత్సవం



నంగునూరు, మార్చి 6 (జనం సాక్షి) నంగునూరు మండలం నర్మేట గ్రామంలోని జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల లో శుక్రవారం రోజు ఘనంగా స్వపరిపాలన దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ తగి రెడ్డి దేశి రెడ్డి మాట్లాడుతూ అన్ని వృతుల్లోకెల్ల ఉపాధ్యాయ వృత్తి ఉన్నతమైనదని మరియు కఠినతరమైందనిదేశపురోభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం అని అటువంటి వృత్తిలో ఒకరోజు గడిపిన బాల టీచర్లను అభినందించారు. విద్యార్థులే స్వయంగా ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు భోదించారు. శుక్రవారం రోజు పాఠశాలను పదవ తరగతి విద్యార్థి రిత్విక్ ప్రధానోపాధ్యాయులుగా పాఠశాల ను నడుపగా ఎంఈఓ గా నవ్యశ్రీ, గా డీఈవో అమూల్య భాధ్యతలు నిర్వర్తించారు.విద్యార్థులు నిర్వర్తించిన భాధ్యతలను పరిశీలించి ఉత్తమంగా నిర్వర్తించిన శ్రీజ, అశ్విత, సాత్విక్ రెడ్డి, అక్షిత్ గౌడ్ మరియు ప్రణయ్ లను గుర్తించి బహుమతులు అందజేశారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థుల్లో ఆనందాన్ని నింపాయి.ఈ కార్యక్రమం లో ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ ఉపాధ్యాయులు గణపతి, ప్రభాకర్ రెడ్డి, మన్మోహన్ రెడ్డి, కనుకయ్య, జనార్దన్ రెడ్డి, గఫూర్, అశోక్, త్రివిక్రమ్ శర్మ, రఫిక్, సాయికృష్ణ, మంగమ్మ, పిడి భాగ్యలక్మి, విద్యార్థుల తల్లిదండ్రులుపాల్గొన్నారు.



## ఎస్,ఎస్,ఎఫ్, క్యాలెండర్ ఆవిష్కరణ

అల్లాదుర్గం మార్చి 6 (జనంసాక్షి)
మండల కేంద్రమైన అల్లాదుర్గంలో సైంటిపిక్ స్టూడెంట్ ఫెడరేషన్,క్యాలెండర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ కళాయి పాండు, ఎస్,ఎస్,ఎఫ్, రాష్ట్ర అధ్యక్షులు వేదాంత్ మౌర్య ,నక్క సూర్య కుమార్, బి,అర్,ఎస్ ,నాయకులు లతీఫ్ ,మోహన్ రాథోడ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక



నారాయణఖేడ్ మున్సిపల్ పరిధిలోని 6వ వార్డ్‌లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక" కార్యక్రమం పై సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నాగేష్ శెట్కార్ పాల్గొని కార్యక్రమ లక్ష్యాలు, అమలు విధానం పై చర్చించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమం "99 రోజులు -- 10 సూత్రాలు -- సమగ్ర అభివృద్ధి" అనే లక్ష్యంతో జూన్ 6 నుంచి జూన్ 12 వరకు నిర్వహించనున్న కార్యాచరణపై సమగ్రంగా చర్చ జరిగింది. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ జె .జగ్జీవన్ , మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాహిర్ అలీ, మున్సిపల్ కౌన్సిలర్లు సురేఖ మహేష్ ,లక్ష్మణ్, బాణపురం రాజు ,షారుఖ్ , వివేకానంద మహేందర్, పాల్గొన్నారు. అదేవిధంగా అభిషేక్ శెట్కార్, మైతబ్, సుబర్, రామకృష్ణ, గౌస్ చిష్తీ, కొండల్ రెడ్డి, మైపాల్ రెడ్డి, మొయినొద్దీన్ కురేషి తదితరులు, మున్సిపల్ అధికారులు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ప్రతి ఆడపిల్లకు ఆర్థిక భరోసా

సర్పంచ్ చింతల విజయ వెంకట్రాం రెడ్డి

శివ్వంపేట మార్చి 6 జనంసాక్షి : గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీని అమలు చేస్తున్నామని సర్పంచ్ చింతల విజయ వెంకట్రాం రెడ్డి పేర్కొన్నారు. గ్రామంలో పుట్టిన ప్రతి ఆడపిల్లకు ఫిక్స్‌డ్ డిపాజిట్ రూపంలో రూ.5,000 ఆర్థిక సహాయం అందజేస్తానని చెప్పమని గుర్తు చేశారు. అందులో భాగంగానే శుక్రవారం గ్రామంలో ఉప్పరి మహేష్ -- రజిత దంపతులకు జన్మించిన ఆడ బిడ్డకు 5 వేల రూపాయలను సర్పంచ్ స్వంత డబ్బుల నుండి అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఆడపిల్లల భవిష్యత్తు భద్రత, విద్యాభివృద్ధికీ సమాన హక్కుల పరిరక్షణ లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు ఆమె తెలిపారు. గ్రామంలో పుట్టిన ప్రతి ఆడపిల్లకు ఈ సహాయం అందించాలనే సంకల్పంతో ముందుకు సాగుతున్నట్లు సర్పంచ్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ బొల్లారం కుమార్, వార్డ్ సభ్యులు ఉప్పరి సంతోష్ కుమార్, సార శంకర లాల్, లక్ష్మారెడ్డి, రవీందర్ రెడ్డి, నరేష్, గ్రామ పెద్దలు నాయకులు సీవీఆర్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.



## తపాలా శాఖ పథకాలు పై గ్రామీణ తపాలా సిబ్బందికి అవగాహన సదస్సు



తెలకపల్లి, మార్చి6, (జనం సాక్షి): తపాలా శాఖ ప్రజలకు అందిస్తున్న వివిధ పొదుపు పథకాల జీవిత బీమా పథకాలు ప్రమాద పథకాల పై గ్రామీణ తపాలా సిబ్బందికి అవగాహన శిక్షణ సదస్సు శుక్రవారం తెలకపల్లి తపాలా కార్యాలయంలో నిర్వహించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో నాగర్ కర్నూల్ పోస్టల్ సబ్ డివిజనల్ అధికారి సృజన్ నాయక్ వివిధ పథకాలు వాటిల్లో ఉన్న లాభాల గూర్చి వివరించారు. బీమా పథకాలు పిఎంజెజెవై, పియంఎస్ బి వై . తపాలా జీవిత బీమా పథకాల రకాలు వాటిలో ఉన్న లాభాలు ఎవస్సు నుండి ఏ వయస్సు వారికి పాలసీ చేసుకోవాడానికి అర్హులని ఆయన తెలిపారు. ఈ శిక్షణ సదస్సుకు తెలకపల్లి.లింగాల.అచ్చంపేట్ ఉప్పునుంతల పోస్టాఫీసుల పరిధిలో పనిచేస్తున్న గ్రామీణ తపాలా ఉద్యోగులు పాల్గొన్నారు.

## కేజీవీబీని ఆకస్మికంగా తనిఖీ చేసిన రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్



వెల్దండ మార్చి 06 (జనంసాక్షి) : వెల్దండ మండల కేంద్రంలోని అస్తూర్బా బాలికల వసతి గృహాన్ని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి శుక్రవారం ఆకస్మిత తనిఖీ చేశారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని సిబ్బందికి సూచించారు. వంటలకు నాణ్యమైన వాడాలని, పరిశీలించి, సైజు తక్కువగా ఉన్న గుడ్లను ఎందుకు రిటన్ చేయడం లేదని ఆరాతీశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో కార్తీక్ కుమార్, ఎంపీడీవో సత్యపాల్ రెడ్డి, ఎంఈఓ చంద్రుడు నాయక్, అధికారులు పాల్గొన్నారు.

## చేర్యాల మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

### పలు అంశాలపై కౌన్సిలర్ల తీర్మానం

చేర్యాల మార్చి 06, (జనంసాక్షి) : చేర్యాల మున్సిపాలిటీ తొలి కౌన్సిల్ సమావేశం శుక్రవారం రోజు నిర్వహించారు. ఈ సమావేశంలో పట్టణంలో ఉన్న పలు సమస్యలు, రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించబోయే ప్రజాపాలన ప్రణాళికల కార్యక్రమం గురించి చర్చించారు. ముఖ్యంగా చేర్యాల పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుతూ పలు అభివృద్ధి పనులు జరిగే విధంగా చూడాలని కౌన్సిల్ తీర్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చేర్యాల మున్సిపల్ చైర్ పర్సన్ ముస్త్యాల అరుణ, వైస్ చైర్మన్ ఉమ,వార్డ్ కౌన్సిలర్లు సదానందం, ఎజాజ్, సురేష్, దుర్గయ్య,ప్రసాద్, సుప్రజా,గీతాంజలి, షరీఫా బేగం, మున్సిపల్ కమిషనర్ నాగేందర్, మేనేజర్ ప్రభాకర్,ఆర్ఐ కృష్ణ, మున్సిపాలిటీ సిబ్బంది పాల్గొన్నారు.



## మహాధర్నాను విజయవంతం చేద్దాం : తపస్

పాపన్నపేట, మార్చి 6 (జనంసాక్షి) : డీఎస్సీ 2003 లో నియమితులైన ఉపాధ్యాయులకు పాత పెన్షన్ పునరుద్ధరణ కోసం మార్చి 7 న తలపెట్టిన ధర్నాకు తపస్ సంపూర్ణ మద్దతు ప్రకటించింది.తపస్ పాపన్నపేట మండల అధ్యక్షుడు దుర్గాప్రసాద్,ప్రధాన కార్యదర్శి రాజశేఖర్,జిల్లా ఉపాధ్యక్షుడు ప్రసాద్ రెడ్డి,జిల్లా కార్యదర్శి తులసిరాం,కోశాధికారి మంగ నర్సింలు,ప్రవీణ్ కుమార్ మాట్లాడారు.2003 ద్వారా ఎంపికైన ఉపాధ్యాయులు ప్రభుత్వ విధానాల కారణంగా దీర్ఘకాలం పాటు నియామకాలకు దూరమై అనంతరం విధుల్లో చేరినప్పటికీ,వారికి పాత పెన్షన్ విధానం వర్తించకుండా చేయడం అన్యాయమని పేర్కొన్నారు.కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన మెమో నెం.57 ప్రకారం ఈఅంశంపై హైకోర్టు ఇచ్చిన తీర్పు నేపథ్యంలో డిఎస్సీ 2003 ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానం అమలు చేయాల్సిన అవసరం



ఉందన్నారు. మహాధర్నాలో ఉపాధ్యాయులు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

## ట్రాక్టర్ ఆటో ఢీ.. ఇద్దరు మృతి

– 8 మందికి తీవ్ర గాయాలు – వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు

రేవల్లి, మార్చి 06 (జనంసాక్షి) ట్రాక్టర్ ఆటో ఢీకొన్న ఘటనల్లో ఇద్దరు మృతి చెందగా మరో 8 మందికి తీవ్ర గాయాలైన ఘటన ఏదుల గ్రామ శివారులో చోటు చేసుకుంది. స్థానిక గోపాల్ పేట ఎస్సై జగన్మోహన్ తెలిపిన వివరాల మేరకు తేది 05-03-2026 రాత్రి 08:30 నిమిషాల సమయంలో ఏదుల గ్రామ శివారులో రేవల్లి గ్రామానికి వెళ్లే మలుపు



సమీపంలో ఏసీ కోళ్ల ఫారం దగ్గర ఆటో నం. టీ ఎస్ 05- యుడి 5490 నంబర్ గల ఆటోలో ప్రయాణిస్తున్న వారిని ఎదురుగా వచ్చిన న్యూ హాలాండ్ కంపెనీకి చెందిన బ్లూ కలర్ ట్రాక్టర్ నం. టీ జి 32 7194 నెంబర్ గల ట్రాక్టర్ అతివేగంగా, అజాగ్రత్తగా నడుపుతూ ఎదురుగా వస్తున్న ఆటోను ఢీకొనడంతో రేవల్లి మండలంలోని కొంకలపల్లి గ్రామానికి చెందిన కొమరి వెంకటయ్య తండ్రి బాలయ్య, మండల సుమిత్ర భర్త బాలపీరు (45) మృతి చెందారు. ఈ ఘటనలో మరో ఎనిమిది మంది గాయపడిన వారు మీనిగ దాసమ్మ భర్త నాగరాజు, మీనిగ కళమ్మ భర్త చెన్నయ్య, మీనిగ నాగరాజు తండ్రి లేట్ బాలచంద్రయ్య, కొమరి సుజాత భర్త వెంకటస్వామి, మీనిగ శివ, మీనిగ రజిత, మీనిగ వరుణ్ తేజ, మీనిగ కురుమూర్తి తండ్రి శాంతయ్య లకు తీవ్ర గాయాలు అవడంతో వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదానికి కారకులైన ట్రాక్టర్ డ్రైవర్ కదిరే భాస్కర్ తండ్రి లక్ష్మయ్య (30) పై మృతుడు వెంకటయ్య కుమారుడు నాగరాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు గోపాల్ పేట్ ఎస్సై జగన్మోహన్ తెలిపారు.



## అభివృద్ధిలో గోమారాన్ని అగ్రభాగంలో నిలుపుదాం

### నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజు రెడ్డి

శివ్వంపేట మార్చి 6 జనంసాక్షి : అభివృద్ధి విషయంలో రాజీ లేకుండా గోమారాన్ని అగ్రభాగం లో నిలుపుదామని కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి పేర్కొన్నారు. శివంపేట మండల పరిధిలోని గోమారం గ్రామంలో 30 లక్షల రూపాయల ఉపాధి హామీ నిధులతో సిసి రోడ్డు పనులను శుక్రవారం నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కుమ్మరి హైమావతి ఆంజనేయులు, ఉప సర్పంచ్ శ్రీధర్ రెడ్డి, గ్రామ పంచాయతీ పాలకవర్గం సభ్యులు, మాజీ సర్పంచ్ లావణ్య మాధవరెడ్డి, మాజీ ఎంపీటీసీ నర్సింహారెడ్డి, మాజీ ఉప సర్పంచ్ శ్రీనివాస్, శివంపేట పిఎసిఎస్ మాజీ చైర్మన్ వెంకట్రాంరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు నవీన్ గుప్తా, శ్రీనివాస్ రెడ్డి, మాణిక్యం, ప్రభాకర్ రెడ్డి, వెంకటేశం సీతారాంరెడ్డి, సుధీర్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆత్మీయుడికీ అశ్రునివాళి...

అయిజ జనం సాక్షి: అయిజ మండలం తాండ్రపాడు గ్రామంలో సత్యం అంత్యక్రియలకు హాజరై పాడే మోసిన స్పోర్ట్స్ అథారిటీ మాజీ చైర్మన్ డాక్టర్ ఆంజనేయ గౌడ్, గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ బాసు హనుమంతు నాయుడు. కన్స్యూమర్ కోర్ట్ కర్నూలు జిల్లా చైర్మన్ కరణం కిషోర్ కుమార్. అయిజ మండలం చిన్న తాండ్రపాడు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకుడు, జై నడిగడ్డ యువత జిల్లా కమిటీ మాజీ సమన్వయకర్త బోయ సత్యం నాయుడు ఆకాల మరణంతో మృతి చెందడంతో శుక్రవారం చిన్న తాండ్రపాడు గ్రామానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి వాళ్లకు ధైర్యం చెప్పి సత్యం పాడేమోసి అంత్యక్రియలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోనీ వివిధ గ్రామాల బీఆర్ఎస్ పార్టీ నాయకులు, జై నడిగడ్డ యువత జిల్లా కమిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## పౌష్టికాహారం పంపిణీ చేసిన కౌన్సిలర్

నారాయణపేట మార్చి6(జనం సాక్షి): నారాయణపేట మున్సిపాలి టీ ఒకటవ వార్డు అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం వార్డు కౌన్సిలర్ సత్య రఘుపాల్ గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ప్రభుత్వం మహిళా శిశు సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు చేస్తున్న దని అన్నారు.వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీకార్యకర్తలు,మహిళలు పాల్గొన్నారు.



# మత్స్యకారుల సంక్షేమానికి కృషి చేయాలి

## తెలంగాణ మత్స్య కారులు మత్స్య కార్మిక సంఘం_రాష్ట్ర కమిటీ

మాగనూర్ (జనం సాక్షి):
మత్స్య పరిశ్రమ అభివృద్ధి, మత్స్యకారుల సంక్షేమానికి వచ్చే బడ్జెట్‌లో రూ.5000 కోట్లు కేటాయించాలని పెండింగ్‌లో 986 మంది ఎక్స్ గ్రేషియో రూ.50 కోట్లు ఈ బడ్జెట్లో నే కేటాయించాలని తెలంగాణ మత్స్య కారులు మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. మార్చి 09 జిల్లా కలెక్టరేట్ల ఎదుట నిరహర దీక్షలు మత్స్య పారిశ్రామిక సహకార సంఘం నారాయణపేట జిల్లా డైరెక్టర్ పుంజనూర్ ఆంజనేయులు మాగనూరు మండల కేంద్రంలో పత్రిక విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మత్స్య పరిశ్రమ అభివృద్ధి, మత్స్యకారుల సంక్షేమానికి 2026-27 బడ్జెట్లో రాష్ట్ర ప్రభుత్వం 5000 కోట్ల రూపాయలు కేటాయించాలని, గత 12 సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్రంలో 986 మంది మత్స్యకారులు చనిపోయిన ఆ కుటుంబాలకు ఎక్స్ గ్రేషియో నిధులను ఈ బడ్జెల్లో కేటాయించాలని ఈ నెల 09వ తేదీ రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా కలెక్టర్లలకు కలెక్టరెట్ల ముందు నిరాహార దీక్షలు చేయాలని తెలంగాణ మత్స్యకారులు మత్స్య కార్మికసంఘం రాష్ట్ర కమిటీ నిర్ణయించిందని మాట్లాడడం జరిగింది. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఇన్సూరెన్స్ తో పాటు మరో ఐదు లక్షల రూపాయలు ఎక్రేషియో చెల్లిస్తామని తేదీ 21 ఏప్రిల్ 2017 సంవత్సరం జీవో నెంబర్ 6 ను విడుదల చేసి చట్టం చేసినారు, కానీ చనిపోయిన 986 మంది మత్స్యకార కుటుంబాలకు ఇప్పటివరకు



ఎలాంటి నష్టపరిహారం ఇవ్వక పోవడం చాలా బాధాకరం. మరొక విషాదకరమైన విషయం ఏమిటంటే గత దీ=ూ ప్రభుత్వ కాలంలోనే 2020సం॥ కరోనా సమయంలో రాష్ట్ర మత్స్యశాఖ అధికారులు ఆ సమయంలో చనిపోయిన మత్స్యకారులకు ఇన్సూరెన్స్ కంపెనీకి చెల్లించాల్సిన ప్రీమియం చెల్లించకపోవడం వల్ల ఆ సమయంలో చనిపోయిన మత్స్యకారులు ఎవ్వరికీ ఇన్సూరెన్స్ కంపెనీ వారు గ్రూప్ యాక్సిడెంట్ స్కీమ్ నష్టపరిహారం కూడా ఇవ్వలేదు ఆ కరోనా సమయంలో చనిపోయిన మత్స్యకారులు ఎవరికీ ఇన్సూరెన్స్ రాలేదు. ఇన్సూరెన్స్ రాకపోవడం వల్ల ఎక్స్ గ్రేషియో కూడా ఇవ్వమనే కండీషన్తో తీవ్ర నష్టంతో ఆ కుటుంబాలు చాలా ఇబ్బంది కదా పరిస్థితిని ఎదుర్కొంటున్నారు.
ఈ సంఘటనపై ఆనాటి ప్రభుత్వం ఎలాంటి విచారణ చర్యలు తీసుకోకపోవడం చాలా బాధాకరం. మత్స్యకారులంటే ప్రభుత్వాలకు పాలకులకు అధికారులకు ఎంత చిన్నచూపు ఈ ఘటనను బట్టి మాకు అర్థం అవుతుంది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు మత్స్య పరిశ్రమ అభివృద్ధి మత్స్యకారుల సంక్షేమం పట్ల ఎలాంటి చిత్తశుద్ధి లేదు. ఫలితంగా ఈ వృత్తిని నమ్ముకున్న లక్షలాదిమంది మత్స్యకారులు ఆర్థికంగా ఎదగలేక పేదరికంలో అనేక ఇబ్బందులు గడుపుతూ తమ కుటుంబాలను పోషించుకుంటున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతి సంవత్సరం బడ్జెట్లో బడా పెట్టుబడుదారులకు సంపన్న వర్గాలకు లక్షల కోట్ల రూపాయలు రాయితీలు వారి ప్రయోజనాలను కాపాడుతున్నారు, మత్స్యకారులు ప్రాణాలను లెక్కచేయకుండా కోట్లాదిమంది ప్రజలకు మంచి పోషక ఆహారాన్ని దేశానికి రాష్ట్రానికి వేల కోట్ల రూపాయలు సంపాదించి పెడుతున్న మత్స్యకారులకు బడ్జెట్ కేటాయింపుల్లో న్యాయంగా రావాల్సిన వాటా దక్కటం లేదు. కనీసం ఈ ఏడాదైనా 2026 - 27 సంవత్సరం రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్ కేటాయింపుల్లో మత్స్య పరిశ్రమకు రూ.5000 కోట్లు కేటాయించడంతోపాటు పెండింగ్ ఎక్స్ గ్రేషియోకు చెల్లించాల్సిన రూ.50 కోట్లు ఈ బడ్జెట్లో నిధులు కేటాయించాలని మత్స్యకారులకు న్యాయం చేయాలని దశలవారీగా ఆందోళనలు చేయాలని తెలంగాణ మత్స్య కారులు మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ నిర్ణయించింది జిల్లాలో మంత్రులు/ ఎమ్మెల్యేలకు వినతి పత్రాలు ఇవ్వాలని... గేట్ టు గేదర్ / రౌండ్ టేబుల్ సమావేశాలు ఏర్పాటు చేయాలని. మార్చి 17న హైదరాబాదు, ఇందిరా పార్క్ వద్ద జరిగే ధర్నాలో మత్స్యకారులు బారీగా పాల్గోని జయప్రదం చేయాలని మాట్లాడడం జరిగింది.

# మహిళల్లో ఉన్న సామర్థ్యాన్ని గుర్తించి ప్రోత్సహించేందుకు మహిళ దినోత్సవం గొప్ప వేదిక

## జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ సెక్రటరీ ఏ శ్రీదేవి

బిజినపల్లి,మార్చి 6(జనంసాక్షి):
మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం ను పురస్కరించుకొని నాగర్ కర్నూల్ జిల్లా బిజినపల్లి మండలం పాలెం శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్(స్వయంప్రతిపత్తి) కళాశాలలో ఉమెన్స్ ఎంపవర్మెంట్ మరియు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవంను ఘనంగా నిర్వహించారు.ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ సెక్రటరీ ఏ శ్రీదేవి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మార్చి 8 వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకుంటామని అన్నారు. 1975 లో ఐక్యరాజ్యసమితి మార్చి 8 న అధికారికంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం గా గుర్తించిందని తెలిపారు. మహిళల్లో ఉన్న సామర్థ్యాన్ని గుర్తించి ప్రోత్సహించేందుకు మహిళ దినోత్సవం ఒక గొప్ప వేదిక అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా మహిళల సాధికారత, హక్కుల పెంపుకు ఈ దినోత్సవం తోడ్పడుతుంది అన్నారు.

మహిళ దినోత్సవం రోజు పురుషులు, మహిళలు కలిసి లింగ సమానత్వం కోసం పని చేయాలన్నారు. మహిళలకు సమాన అవకాశాలు,హక్కులు కల్పించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. విద్యార్థి దశ అనేది కీలక దశ కాబట్టి కష్ట పడి చదివి జీవితం లో ఉన్నతంగా స్థిరపడాలి అని అన్నారు. ప్రతి ఒక్కరు ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకోని దానికి అనుగుణంగా చదవాలి అని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ శ్రీ శ్రీరామ్ ఆర్య మాట్లాడుతూ విద్యార్థి దశలో చెడు అలవాట్లకు లోని తమ జీవితాలను నాశనం చేసుకోరాదని అన్నారు. చట్టాలు చాలా కఠినతరమైనవని చట్టాలు మన చుట్టాలు కావని తెలియజేశారు. ఒక వ్యక్తి నుండి గాని సమూహం నుండి కానీ ఏ విధమైన ఇబ్బందులు ఎదురైనా తమ సంస్థను సంప్రదించాలని చట్టపరంగా అన్ని సహాయ సహకారాలు అందుతాయని వివరించారు. కార్యక్రమం అనంతరం కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి రాములు ఆధ్వర్యంలో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ సెక్రటరీ ఏ



శ్రీదేవి, కళాశాల మహిళా అధ్యాపకులను శాలువాలతో పూల మొక్కలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డా.కె. సుష్మ,డా. నాగరాజు,శివ దొడ్ల, డా. రాధా కుమారి, డా. స్వప్న, ప్రవళిత, స్వప్న, సీనియర్ అసిస్టెంట్ కవిత, డా. నాగలింగం, వెంకటేష్, రమేష్, మనోజ్ కుమార్, యాదగిరి, ప్రకాష్ బాబు, రాములు, విద్యార్థులు పాల్గొన్నారు.





# మతసామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు

## టిపిసిసి అధికార ప్రతినిధి కేశం నాగరాజు గౌడ్

అమరచింత జనం సాక్షి శుక్రవారం మార్చి 6
పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు ఆత్మీయత. మత సామరస్యానికి ప్రతీక అని టిపిసిసి అధికార ప్రతినిధి కేశం నాగరాజు గౌడ్ అన్నారు. అమరచింత మున్సిపాలిటీ కేంద్రంలో శుక్రవారం మజీద్ కమిటీ ఆధ్వర్యంలో మసీదులో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో టిపిసిసి అధికార ప్రతినిధి కేశం నాగరాజు గౌడ్ పాల్గొన్నారు. సామూహిక నమాజ్ అనంతరం ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లింలకు ఫలహారాలు తినిపించి ఉపవాస దీక్ష విడిపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇఫ్తార్ విందులో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. రంజాన్ మాస విశిష్టతను కొనియాడారు. అన్ని మతాలు చెప్పేది ఒకటేనని మనుషులంతా సోదరుభావంతో ఉండాలన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నవారు తౌఫిక్ శ్యామ్ అసు హనుమంతు నాయక్ ముస్లిం నాయకులు కాంగ్రెస్ నాయకులు జగన్ రెడ్డి మహమూద్ ఆన్సర్ కాజా తదితరులు పాల్గొన్నారు.


# ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక ప్రారంభం



మల్దకల్ మార్చి 6(జనంసాక్షి)99 రోజులు10సూత్రాలుసమగ్రాభివృద్ధికి మార్గాలుప్రజా పాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా 10 కీలక అంశాలతో రేవంత్ సర్కార్ కార్యాచరణలో భాగంగా శుక్రవారం జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల పరిధిలోని పెద్దపల్లి గ్రామంలో ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా -గ్రామ సర్పంచ్ అల్వాల శిరీష మాట్లాడుతూ ప్రజా పాలన-ప్రగతి ప్రణా ళిక కార్యక్రమంలో భాగంగా 99 రోజుల పాటు జరిగే కార్యచరణ విధానాన్ని అమలు చేసి గ్రామఅభివృద్ధికి కృషి చేయాలని అందు కు ఏశీపీవో, గ్రామ కార్యదర్శి,అధికా రులు సిబ్బం దితో సహా ఒక మార్పుకు పునా దిగా కార్యచరణ చేపట్టాలని గ్రామ సర్పంచ్ సూచించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్,వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు ప్రజలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశంలో నర్సారెడ్డి

సిద్దిపేట బ్యూరో మార్చి 06, (జనంసాక్షి) : కుకునూరుపల్లి మండలం చిన్న కిస్టాపురం లో సువర్ణ శ్యామల సత్తయ్య ఇందిరమ్మ ఇల్లు నూతన గృహప్రవేశంలో నర్సారెడ్డి, గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి లు హాజరై గృహప్రవేశం నిర్వహించారు. కార్యక్రమంలో కొండపాక మార్కెట్ కమిటీ శ్రీనివాస్ రెడ్డి, బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు కందూరి అయిలయ్య, చిన్న కిష్టాపూర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు సంతోష్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, పిటి వెంకటాపురం ఉపసర్పంచ్ కర్ణాకర్, రాయవరం రాగం వెంకట్, కర్రేళ్ల ప్రవీణ్, జయపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# వట్టెంలో ఎన్‌ఎస్‌ఎస్ ప్రత్యేక వేసవికాల శిబిరం

బిజినపల్లి, మార్చి 6 (జనంసాక్షి): బిజినపల్లి మండలం వట్టెం గ్రామంలో శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్, సైన్స్ కళాశాల పాలెం ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ప్రత్యేక వేసవి కాల శిబిరాన్ని ప్రారంభించారు.ఎన్ఎస్ఎస్ యూనిట్–1 ఎస్సీ వార్డును యూనిట్–2 బీసి వార్డును ఎంపిక చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమం ప్రారంభోత్సవానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి రాములు ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ఇలాంటి సేవా కార్యక్రమంలో పాల్గొనడం వలన విద్యార్థుల వ్యక్తిత్వ వికాసం పెంపొందడంతో పాటు సామాజిక బాధ్యత అలవడి ఉన్నతమైన పౌరులుగా తీర్చిదిద్దబడతారని మాట్లాడడం జరిగింది ఈ కార్యక్రమంలో వట్టెం గ్రామ సర్పంచ్ పి. జ్యోతి శంకర్, జిల్లా పరిషత్ బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వి. తిరుపతయ్య, గ్రామ వార్డు మెంబర్లు శేఖర్, కళ్యాణ్, శివ, మహేష్, కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కే సుష్మ, ఎన్ఎస్ఎస్ యూనిట్ –1 ప్రోగ్రాం ఆఫీసర్ డా. సి. నాగరాజు యూనిట్ 2 ప్రోగ్రాం ఆఫీసర్ శివ దొడ్ల అధ్యాపకుడు మనోజ్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.





## టీబీ ఎక్స్రే రే శిబిరం ప్రారంభించిన సర్పంచ్ చిట్టెమ్మ సురేందర్ గౌడ్

పెంట్లవెల్లి మండల కేంద్రంలో శుక్రవారం రోజు పాత ఉర్దూ మీడియం స్కూల్ భవనంలో ఉచిత టీబీ ఎక్స్–రే శిబిరం ను పెట్లవెల్లి సర్పంచ్ చిట్టెమ్మ సురేందర్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా చిట్టెమ్మ సురేందర్ గౌడ్ మాట్లాడుతూ గ్రామస్తులు ఆరోగ్యం కోసమే ఈ టీబీ శిబిరాన్ని ఏర్పాటు చేశారన్నారు. గ్రామంలో ఎవరైనా ప్రజలు దగ్గుజ్వరం ఆయాసం వంటి లక్షణాలతో బాధపడుతూ ఉంటే ఉచిత శిబిరాన్ని ఉపయోగించుకోవాలని ప్రజలను కోరారువైద్యం చూయించుకున్న ప్రజలకు ఉచిత మందులు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు గోవు రాజుఖలీల్యేషు నాయుడు బిజెపి నాయకులు భరత్ చంద్ర, డాక్టర్ దీప్తి డాక్టర్ శ్రీశైలం సూపర్వైజర్స్ వెంకటమ్మనర్సమ్మ ఏఎన్ఎం మంజుల వైద్య సిబ్బంది ప్రజలు తదితరులు పాల్గొన్నారు.


## రజక సంఘం ఆధ్వర్యంలో బోనాల ఊరేగింపు



నిజాంపేట, మార్చి 6 (జనం సాక్షి) : నిజాంపేట మండలం నస్కల్ గ్రామంలో శుక్రవారం రజక సంఘం ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా పోచమ్మ బోనాల ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రతి ఏటా పోచమ్మ బోనాలు నిర్వహించి అమ్మవాళ్లను కొలుచుకోవడం జరుగుతుందన్నారు. పాడిపంటలు సుభిక్షంగా ఉండి, ప్రజలందరూ సుఖసంతోషాలతో వర్ధిల్లాలని పూజలు నిర్వహించడం జరుగుతుందన్నారు. శివశక్తుల ఆటపాటలు గ్రామస్తులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో రజక సంఘం సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా పటేల్ శ్రీనివాస్ రెడ్డి నియామకం

మల్దకల్ మార్చి 6(జనంసాక్షి) గద్వాల కోర్టు న్యాయవాది పటేల్ శ్రీనివాస్ రెడ్డి గద్వాల కోర్టు 1వ అదనపు జిల్లా పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా నియమించారు.నియామక పత్రాన్ని రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది.పబ్లిక్ ప్రాసిక్యూటర్ పోస్టు నియామక పత్రాన్ని రాష్ట్ర డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ కిరణ్ కుమార్ రెడ్డి,గద్వాల కోర్టు 1వ అదనపు జిల్లా జడ్జి రవికుమార్ చేతుల మీదుగా ఆయన అందుకున్నారు. పటేల్ శ్రీనివాస్ రెడ్డిని న్యాయవాదులు అభినందించి,శుభాకాంక్షలు తెలియజేశారు.



## కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్లలో ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలు

### ప్రజల సంక్షేమం సమగ్ర అభివృద్ధే ప్రధాన లక్ష్యం

### మున్సిపల్ చైర్మన్ లక్ష్మీ రాజు యాదవ్



జనం సాక్షి మార్చి 6 నర్సాపూర్

కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్ల కాలంలో ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలను చేపట్టడం జరిగిందని మునిసిపల్ చైర్మన్ లక్ష్మీ రాజు యాదవ్ అన్నారు శుక్రవారం

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం, సమగ్ర అభివృద్ధికి ప్రధాన లక్ష్యంగా తీసుకుని ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళికను రూపొందించిందన్నారు. పట్టణాలు, గ్రామాలు సమానంగా అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతో మౌలిక వసతుల కల్పన, పరిశుభ్రత, ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను గురించి ప్రజలకు వివరించి ప్రభుత్వం పట్ల ప్రజలకు నమ్మకం పెరిగేలా వివరించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్ల కాలంలో ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలను చేపట్టడం జరిగిందని, వాటిని ప్రజలకు వివరిస్తూ 99 రోజుల ప్రగతి ప్రణాళికలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలన్నారు ఈ కార్యక్రమంలో సిఐ జాన్ రెడ్డి తాసిల్దార్ శ్రీనివాస్ కౌన్సిలర్లు నర్సమ్మ సుధీర్ గౌడ్ అఫ్రీన్ ఇలియాస్ సరళ ఆంజనేయులు గౌడ్ నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు

## ఆడపిల్ల జన్మిస్తే ఇల్లు వెలుగుతుంది...

ఆమె నవ్వితే కుటుంబం సంతోషిస్తుంది...
ఆమె త్యాగం చేస్తే తరాలు నిలబడతాయి.
తల్లి రూపంలో ప్రేమను పంచేది ఆమెనే...
అక్క రూపంలో
బాధ్యతను నేర్పేది
ఆమెనే...
భార్యగా జీవితానికి
అర్థం ఇచ్చేది ఆమెనే...
కూతురిగా ఇంటికి
ఆనందం తెచ్చేది కూడా
ఆమెనే....
కానీ ఈ సమాజం
చాలా సార్లు ఆమె
కన్నీళ్లను చూడదు...
ఆమె చేసిన త్యాగాలను
గుర్తించదు...
అయినా ఆమె మనసు
మాత్రం ద్వేషం పెట్టదు.
మహిళ అంటే
బలహీనత కాదు...
ఆమె సహనం ఒక శక్తి...
ఆమె ప్రేమ ఒక ప్రపంచం...
ఆమె త్యాగం ఒక చరిత్ర.
మహిళను గౌరవించిన ఇల్లు స్వర్గం అవుతుంది...
మహిళను గౌరవించిన సమాజం మహోనీయంగా నిలుస్తుంది.
అందరికి మహిళ దినోత్సవం శుభాకాంక్షలు



అజయ్ కౌండిన్య
కవి, రచయిత, డైరెక్టర్.

## పిన్నింటి పాటను మెచ్చిన ఆర్. కృష్ణయ్య

చేర్యాల (జనంసాక్షి) మార్చి 06 : ప్రజా కళాకారుడు పిన్నింటి దాసు రాసి పాడిన పాటను బీసీ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య మెచ్చుకున్నారు. ఈ పాటను శుక్రవారం రోజు బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో జరిగిన తెలంగాణ ఉద్యమ కళాకారుల సభకు ముఖ్యఅతిథిగా రాజ్య సభ ఎంపీ, బీసీ సంఘము జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా కళాకారుల సంఘం అధ్యక్షులు పిన్నింటి దాస్ పాడిన పాటకు ఆర్ కృష్ణయ్య సంతోషపడి అభినందనలు తెలిపారు. అనంతరం ఆర్ కృష్ణయ్యకు పిన్నింటి దాసు కళాకారులు పడుతున్న ఇబ్బందులను వినతి పత్రం రూపంలో ఇవ్వడంతో పరిశీలించి పది రోజుల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి అపాయింట్ మెంట్ తీసుకొని కాంగ్రెస్ పార్టీ మేనిపెస్టో లో పెట్టిన కళాకారులకు సారధి లో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మరో 500 కళాకారులకు ఉద్యోగాలు వచ్చే విధంగా సీఎం ను ఒప్పిస్తానని మాట



ఇవ్వడం జరిగిందని పిన్నింటి దాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా నుండి జిల్లా అధ్యక్షులు పిన్నింటి దాసు, బుజంగం, బిక్షపతి, రేణుక, పి.బాబు, కె.రాజు, కళాకారులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా ప్రారంభమైన ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక

హత్నూర, మార్చి 6 (జనం సాక్షి)

పాలనను ప్రజలకు మరింత చేరువగా అందించడమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా రూపొందించిన ప్రజా పాలన–ప్రగతి ప్రణాళిక కార్యక్రమం హత్నూర మండలం వ్యాప్తంగా శుక్రవారం అట్టహాసంగా ప్రారంభమైంది.సర్పంచుల అధ్యక్షతన,పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో అన్ని గ్రామాల్లో అత్యవసర గ్రామ సభలు నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రజా పాలన–ప్రగతి ప్రణాళిక కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యాన్ని ప్రజలకు వివరించారు.మార్చి 6 నుండి జూన్ 12 వరకు 99 రోజుల పాటు కార్యక్రమం కొనసాగుతుందని వారు స్పష్టం చేశారు.విద్య,వైద్యం,సంక్షేమం,క్రీడలు, వ్యవసాయం లాంటి కీలక రంగాలపై



ప్రత్యేక దృష్టి సారించనున్నారన్నారు.అందులో భాగంగా 5 విడతలుగా ప్రణాళికలు సిద్ధం చేశారన్నారు.మొదటి విడతలో మార్చి 6 నుండి ఏప్రిల్ 15 వరకు 10రోజుల పాటు పరిసరాల పరిశుభ్రత,సీజనల్ వ్యాధుల నివారణ పెండింగ్ ఫైల్స్ క్లియరెన్స్ తదితర సమస్యలను పరిష్కరించడం జరుగుతుందన్నారు.